సంపుటం 18 సంచిక 94 రిజిస్టరు నెం. 45 స్థాపితము 1925

గోలకొండపత్రిక

9—4—1960 హైదరాబాద్ శనివారం సంపాదకుడు. ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. 4 పేజీలు 7 నయాపైసలు

101242

నానావతికి ఆర్థిక సహాయం అక్రమం

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 8

కమాండర్ నానావతికి న్యాయసహాయార్థం ప్రభుత్వం రు.10వేల గ్రాంటు ఇవ్వడం అసాధారణం, అసమంజసం అని భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ వర్ణించారు.

డిఫెన్స్ సర్వీసెస్ ఆడిట్ రిపోర్టులో ఈఅంశం ప్రస్తావించబడినది. నానావతి సెలవులో ఉండగా సాధారణ పారునివలె చేసినాడని చెప్పబడే హత్యానేరంపై లీగల్ ఎయిడ్‌గా ప్రభుత్వం డబ్బు ఇవ్వరాదని ఇది అతని ఉద్యోగ ధర్మ నిర్వహణలో జరుగలేదని ఈ రిపోర్టులో పేర్కొనబడినది.

చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

మనదేశంలో చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికై జపాన్ యునైటెడ్ స్టేట్సులందు అమలులో ఉన్నట్టి శాసనాల రూపొందించుకొనడం తగునని చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తి టీము తన నివేదికలో సూచించినది పారిశ్రామిక సహకార సంఘాలు విరివిగా ఏర్పడాలని గూడా ఈ నివేదికలో కలదు.

ఈ టీము స్వీడెన్, జర్మనీ, యునైటెడ్ స్టేట్సు, జపాన్‌ల పర్యటించి అక్కడి చిన్న తరహా పరిశ్రమల స్థితిగతుల కనుగొనివచ్చినది.

పొరుగు రాష్ట్రాలతో ప్రాజెక్టు వివాదాలు

కేంద్రమైనా జోక్యం కల్పించుకొని పరిష్కరించాలని ముఖ్యమంత్రిప్రస్తావన

గద్వాల, ఏప్రిల్ 8

"రాళోలిబండ ప్రాజక్టు నీళ్ళ విషయములో మైసూరు ప్రభుత్వముతో సంప్రదించాం. ఇప్పుడు పైరులుపాడవుతాయని నివేదికలు తంతులు వచ్చాయి మాకు తుంగభద్ర కాల్వ నీటి విషయములో, తగిన యత్నాలు చేస్తాము. సమయానికి రైతుల నాదుకోకుంటే లాభములేదు. రైతులు కష్టించకుంటే ఈ అధికారుల్లు మంత్రులూ పెత్తనాలు సాగించలేరు. ఇది మాకు తెలుసును. తుంగభద్ర కాలువ విషయములో మైసూరు ప్రభుత్వముతో సంప్రదింపులు లాభదాయకముగాలేవు. ఫలితము శూన్యావధిగముగాలేదు. కేంద్రముతో సంప్రదించమన్నాము"అని ముఖ్యమంత్రి శ్రీధి. సంజీవయ్య గద్వాలలో జరిగిన సన్మానసభలో అన్నారు. ఆదిలాబాదు కరీంనగర జిల్లాలు పోచంపాడు ప్రాజక్టునుంచి సుభిక్షం కాగలవు కావున 15 కోట్లవరకు వెచ్చించామనీ గోదావరినది లోంబాయి రాష్ట్రంలో నుంచి వస్తుందని ఆ ప్రభుత్వము నీళ్ళ విషయములో అభ్యంతరము పెట్టుతున్నదనీ శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజక్టుకు ఒరిస్సా ప్రభుత్వంతో పేచీలున్నవనీ అలాగే మద్రాసునుండి ఆంధ్రప్రదేశ్‌కు చేరిన కొన్నిగ్రామాల్లో ఒక ప్రాజక్టున్నదిగానిఆగ్రామాలిచ్చినా ప్రాజక్టు నీళ్ళు మాత్రము మనవి కావనీ వాళ్ళనేవని మద్రాసు ప్రభుత్వము అంటున్నదనీ యీ సందర్భముగా ముఖ్యమంత్రి తెలియజరిచారు. కేంద్రమైనా యీరాష్ట్రాల పేచీలలో జోక్యము తీసుకొనివరిష్కరించాలి.ఈ వివిధ రాష్ట్ర ప్రభుత్వాలూ కేంద్రము వద్దకు వెళ్ళి మా తగాదా తీర్చుమనడం గౌరవ పద్ధతి కాదని ఆయనఅన్నారు.

ఇక గద్వాలతాలూకాల్లోని అటవీ ప్రాంతము విషయములో అధికారులు వెంటనేఆప్రదేశముస్వయముగాచూసి వేద్యవులాయకీ అయిన భూములైతే భూములులేనివీదలకుయిప్పించయత్నిస్తానని ముఖ్యమంత్రి ప్రకటించారు.

విద్యుద్దీపాల విషయములో దానికి సంబంధించిన అధికార్లను విచారించుతానని చిన్నగ్రామాలకిచ్చి పెద్దవానిని నిర్లక్ష్యము చేయడము నిజముగా న్యాయము కాదనీ విద్యుచ్ఛక్తిగ్రామాలకే యెక్కువ కావాలనీ 180 లక్షల రూపాయలు కేటాయించబడిందనీ 1-11-1956లో తెలంగాణాలో కేవలం 17గ్రామాలకే లైట్లుండినవి. ఈమూడేళ్ళలో 866 గ్రామాలకు యివ్వబడిందనీ, ఈయేడు 150 గ్రామాలకు విస్తరించబడుతుందనీ శ్రీశైలం ప్రాజక్టు వస్తే విద్యుచ్ఛక్తి అమితముగా లభిస్తుందనీ శ్రీసంజీవయ్య వెల్లడించారు.

త్రాగేనీళ్ళు కృష్ణానదినుండి కొళాయిలద్వారా యేర్పాటు అవసరమనీ గ్రామాల్లో బావులూ పట్టణాల్లో కొళాయిలూ అవసరం. మూడవ పంచవర్ష ప్రణాళికలో 45 కోట్లతో పథకము వున్నది. ఈ సమస్యను తప్పక ఆలోచించి పరిష్కరించ యత్నిస్తానని ఆయన ప్రకటించారు.

గద్వాల మునిసిపాలిటీవారు గ్రంథాలయము కావాలంటున్నారు. విజ్ఞానానికది ముఖ్యము. గ్రంథాలయశాఖను యేర్పాటు చేయనున్నాము. గద్వాలకుగ్రంథాలయావశ్యకతవుంది అదితప్పకసిద్ధిస్తుందనివాగ్దానమిస్తున్నాను. అనికూడా ముఖ్యమంత్రిప్రకటించారు.

సోషియల్ సర్వీసు డిపార్టుమెంటు నుండి హరిజన విద్యార్థులు చెన్నమ్మ-మంగమ్మ-గాలన్న (నవ తరగతి) లింగన్న రెండవతరగతి, హనుమన్న జాలిశిక్ష తరగతివారలకు వస్త్రాలు బహుమతులు యివ్వబడినవి. చాకలినర్సప్ప అనునతనికి ఇస్త్రీపెట్టె బహుమానము ఇవ్వబడినది. ఈ బహుమతులు ముఖ్యమంత్రిచే యిప్పించబడినవి. స్థానిక ప్రముఖ వ్యాపారి శ్రీ జాణాల నాగయ్యశ్రేష్ఠి ఖద్దరువస్త్రాలు ముఖ్యమంత్రికి సమర్పించారు.

చివర పేజీ చూడుడు

WE UNDERTAKE INVISIBLE DARNING
VERY REASONABLE CHARGES
Fashions ELECTRIC DRY-CLEANERS
KINGSWAY PARKLANE RESIDENCY
KAMPAGUDA, NAYAPUL, PACHIGULDA

ద.ఆఫ్రికాలోని రెండు కాంగ్రెస్‌ల నిషేధం

కేప్‌టౌన్, ఏప్రిల్ 8

ఆఫ్రికా జాతీయ కాంగ్రెసును, పాన్ ఆఫ్రికనిస్టు కాంగ్రెసును దక్షిణాఫ్రికా ప్రభుత్వం నేడు నిషేధించినది.

న్యాయమంత్రి ఫ్రాంకోయిస్ ఇరాస్మస్ నేడు పార్లమెంటులో ప్రవంగిస్తూ అక్రమసంస్థల నిషేధ చట్టంక్రింద ఆ రెండు కాంగ్రెసులను నిషేధిస్తూ గవర్నర్ జనరల్ నేడు ఉత్తర్వు చేశారన్నారు.

1961 ఏప్రిల్ వరకూ ఆ సంస్థల్ని నిషేధించే ప్రకటన నేడు ప్రభుత్వ అసాధారణ గజిట్‌లో ప్రకటించబడింది.

100 మంది అరెస్టు

జొహాన్సుబర్గ్, ఏప్రిల్ 8: నేటి ఉదయం దక్షిణాఫ్రికాలోని కొన్ని చోట్ల జరిగిన అరెస్టు ఉద్యమంలో పోలీసులు సుమారు 100 మందిని అరెస్టుచేశారు. అందులో తెల్లవారు, భారతీయులు, ఆఫ్రికన్లు-స్త్రీలు పురుషులుకూడా ఉన్నారు. వారిలో చాలమందిని పారివారి యిండ్లలో అరెస్టు చేశారు.

బహుమతి బాండ్ల బ్లాక్‌మార్కెట్!

లోకసభలో ఆర్థికమంత్రి ఒప్పుకోలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

బహుమతి బాండ్లను అదనముగా ముద్రించడానికి కేంద్ర రిజర్వుల నుండి విడుదల చేయడానికి ఏర్పాట్లు జరిగాయనీ కొన్నిచోట్ల మొట్టమొదటి రోజునే అయిదురూపాయల బహుమతి బాండ్లు తక్కువయ్యాయనీ నేడు లోకసభలో ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి వెల్లడించారు.

రాజధానిలో యీ బాండ్లు బ్లాక్ మార్కెట్‌లోకూడా అమ్మబడిన మాట వాస్తవమే నంటూ ఆయన కొనేవారి టపికలేని తనమే ఇందుకు కారణమన్నారు. ఈ తొందరబాటు చివరి రెండునెలల్లో ఉండదని ఆయన భావించారు.

బాండ్లు ఏ సమయంలోనైనా కొనవచ్చునుగాని ఐదేళ్ళకు ముందుగా దానిమీద డబ్బు చేసుకొనే వీలులేదని మంత్రి చెప్పారు.

హైదరాబాద్ నగరంలో పెనుగాలి

హైదరాబాద్, ఏప్రిల్ 8

నేటి సాయంత్రం హైదరాబాద్ నగర పరిసరాలలో పెనుగాలి వీచినది. దాదాపు గంటసేపుగల ఈ పెనుగాలి 80-85 మైళ్ళ వేగంతో వీచినది. ఐదు నిముషాల సేపు ఇది చాలా తీవ్రంగా ఉండుటవల్ల వీధులందు బాగా దుమ్ము రేగి రాకపోకలు నిలచినవి. ఆ తర్వాత కొద్దివర్షం కురిసినది.

విషాన్నంవల్ల ఇరువురి మృతి

కరైకాల్, ఏప్రిల్ 8

భుజించిన ఆహారం విషమయమై నందున వాంతులు స్పృహతప్పి పడిపోయి 82 మంది ఇక్కడ ఆస్పత్రిలో చేరారు. వీరిలో ఇద్దరు బాలికలు చనిపోయారు.

రక్షణ సర్వీసుల నిర్వహణలో అవక తవకలు

కొన్ని కోట్ల మేరకు నష్టంవచ్చినట్టు ఆడిట్ రిపోర్టులో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

రు. 5 కోట్ల విలువచేసే సైనిక శకటాలు రు. 5 లక్షల విలువ చేసే సైనిక సామాగ్రి ఆరు బయట ఉంచడం వల్ల నిరుపయోగమైనవని నేడులోక సభకు అందచేయబడిన రక్షణ వ్యవస్థ ఆడిట్ రిపోర్టులో పేర్కొనబడినది. ఇంకా ఇట్టి అవకతవకలకు సంబంధించిన మరికొన్ని కేసులు ఈ రిపోర్టులో చూపబడినవి.

1956 సెప్టెంబర్ డిసెంబర్ నెలల్లో ముగ్గురు ఎలక్ట్రికల్ మరియు మెకానికల్ ఇంజనీర్ ఆఫీసర్ల బోర్డు ఈ 8500 శకటాల పరిశీలించి నిరుపయోగమైనవని తేల్చారు.

దీర్ఘకాలం ఆరుబయట ఉంచబడినా టార్పాలిన్‌లతోకప్పడంలాంటి సాధారణ జాగ్రత్తా చర్యలు తీసుకొనబడినాయని 1959 లో రక్షణ మంత్రాంగం తెలుపుతూ ఇవి చెడిపోయాయని అన్నది. ఈమధ్య సాయుధ శకటాల సమర్థమైన స్థితిలో ఉంచుటకై కొత్త తనిఖీ విధానం ప్రవేశపెట్టబడినది. ఇదే ముందుగానే ఇట్టి జాగ్రత్తా చర్యలు తీసుకొని పై నష్టం కలుగకుండా ఎందుకు చేయబడలేదని ఆడిట్ రిపోర్టులో ప్రశ్నించబడినది. ఈ ఆడిట్ రిపోర్టులో ప్రధానమైన ఆర్థిక అవకతవకలు తమకు కాన్పించాయని అవసరమైన దానికన్నా ఎక్కువ సామాగ్రి తెప్పించి నిలువచేయబడిన దని కొన్ని కేసులు ఉదాహరింపబడినవి. తర్వాత అవసరమున్న సరుకు ఎంతో తెలుసుకొన్నా ఇచ్చిన ఆర్డర్ల రద్దుచేసి అనవసరమైన సరుకులు పేరుకొని పోవడాన్ని నిరోధించడం జరుగలేదని గూడా సూచింపబడినది. అనవసరంగా ఉన్న నిలువల అమ్మివేయక 12 ఏండ్లు ఆపి ఉంచడంవల్ల రు. 12 లక్షలు నష్టం వచ్చినదని ఈ రిపోర్టులో పేర్కొన్నారు ఆడిటర్లు. ముందుగానే కొన్ని సరుకులు పేరుకొని పోయాయని భావించి ఉన్న సరుకు రు. 1.2 లక్షల నష్టానికి అమ్మబడినదని అదే సరుకులో కొంతభాగం ఎక్కువ ధరలకు ఒక సంవత్సరం తర్వాత కొనడం జరిగినదని దీనిలో కలదు.

సంఘ సంక్షేమ కార్యాలకై లాటరీలు

ఏర్పాటు జూదం వంటిదేనా కాదా?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

లక్ష్యసాధనకు అనుసరించే పద్ధతులు ఉత్తమమైనవిగా ఉండాలా లేదా అను విషయమై నేడు రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యులమధ్య భిన్నాభిప్రాయాలు పొడసూపినవి. సాంఘిక సంక్షేమ పథకాల అమలుకు ధనసేకరణకు ప్రభుత్వం జాతీయ లాటరీల ఏర్పరచాలని ఒక అనధికార సభ్యుడు ప్రతిపాదించిన తీర్మానంపై జరిగిన చర్చలో ఈ పద్ధతి గాంధేయ విధానాలకు విరుద్ధమని కొందరు వారించారు. ఇది జూదాన్ని పోత్సహించడమేనన్నారు. లాటరీలు జూదంలాంటివైనా అవి సదుద్దేశంతో సత్కార్యాల సాధనకు ఏర్పరచబడ్డపుడు నిరాక్షేపణీయమని మరికొందరన్నారు. ఈరోజుల్లో ఆర్థిక విషయాల్లో కేవలం నీతి నియమాలకే అంటిపెట్టుకొని ఉండటం తగదన్నారు.

ప్రభుత్వ పథాన జోక్యం కల్పించుకొని రెవెన్యూ పారవ్యయ మంత్రి ఈ ప్రతిపాదనను వ్యతిరేకించారు. తర్వాత ఈ తీర్మానం ఉపసంహరించుకొనబడినది.

రాజాజీ-నెహ్రూ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

శ్రీ సి. రాజగోపాలాచారి ఇక్కడికి వచ్చిన కొద్దిరోజులలోనే ప్రధాని నెహ్రూ వచ్చి కలిశారు, రాజాజీ కూతురు లక్ష్మీ దేవదాస్ ఇంట జరిగిన వీరి సమావేశం ఇరువది నిముషాలు గడచినది. నెహ్రూను గాఢాలింగనంతో రాజాజీఆహ్వానించగానే మీరు ఎంత యోచనునిగా కాన్పిస్తారో నేనుచూడటానికి వచ్చానని నెహ్రూ అన్నారు.

ఎవరెస్టు శిఖరం వివాదం

చైనాకు ధారబోయబోమని హామీ ఇవ్వాల్సిందిగా నేపాల్ ప్రతిపక్ష నాయకుని అభ్యర్థన

ఖాట్మండు, ఏప్రిల్ 8

ఎవరెస్టు శిఖరం తనదేనని చైనా ప్రకటించి చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ నేపాల్ అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు భారత్ షంషేర్ ఆ శిఖరాన్ని చైనాకు ధారాదత్తం చేయడం జరుగబోదని హామీ యివ్వాల్సిందిగా ప్రధాని బి.పి. కొయిరాలాను కోరారు. "సాగర మాత" (ఎవరెస్టు)ను రక్షించుకోడానికి నేపాల్ యావత్తు అండగా నిలుస్తుందని ఆయన ప్రధానికి హామీ ఇచ్చారు.

ఎప్పటికి పాత ప్రభుత్వమేనా?

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో అధికారపు తెరపైకి కొత్త పార్టీలు రావాలని రాజాజీ

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 8

ప్రభుత్వాలు మారుతుంటేనే ప్రజాస్వామ్య విధానం రాణిస్తూ ఉంటుందని మార్పులేని ఒకేపార్టీ యొక్క దీర్ఘకాల ప్రభుత్వం దాదాపు ఒక రకమైన నిరంకుశత్వమేనని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీసి. రాజగోపాలాచారి అన్నారు

కర్రకు ఎండా నీరూ తగులుతూ ఉండాలి లేకపోతే అది పాడవుతుంది. అదే విధంగా ప్రభుత్వం మారుతుంటేనే పార్లమెంటరీ విధానం రాణిస్తుంది అనిఅన్నారు రాజాజీ. ఎప్పుడూ ఒకే పార్టీ అధికారంలో ఉండరాదని దానిని ప్రతిపక్షంలోనికి పంపాలని కదీపం చూర్పును శ్రీ అయిశా ఇది అవసరమని వివరించారు. ఢిల్లీపౌరులు కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో వీరి గౌరవార్థం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు. దీనికి జయప్రకాశ్ నారాయణ, ఎమ్. ఎస్. ఆనే, కె.ఎమ్. మున్షీ, ప్రొఫెసర్ రంగా, పార్లమెంటు సభ్యులు దౌత్య వర్గాల ప్రతినిధులు హాజరయినారు. మార్పువల్ల కాంగ్రెసుకు గూడా లాభం కలుగగలదని కొంతకాలం అది ప్రతిపక్షంగా వ్యవహరించడంలో నష్టమేమీ లేదన్నారు. ఆ విధంగా అభివృద్ధి చెందగలదన్నారు. దీర్ఘకాలం తర్వాత తాము రాజధానికి వచ్చామని ఈలోగా ఢిల్లీ చాలామారినదన్నారు.

రాజగోపాలాచారిని ఆహ్వానిస్తూ భారతీయ సంస్కృతికి నాగరికతలకు ప్రతిబింబమని ఆలోచనాపరుడు, ధైర్యశాలి అని శ్రీ ఆనే వర్ణించాడు. ఇట్టి నాయకుని దేశం కలిగి ఉండటం అదృష్టమన్నారు.

జయప్రకాశ్ నారాయణ తాము రాజకీయాలకు దూరంగా ఉన్నా రాజాజీ స్థాపించినట్టి అవశ్యకత దేశానికి ఉన్నదన్నారు.

ఆంధ్రోద్యమ ప్రథమ గణ్యుడు దేశోద్ధారకుడు

వర్ధంతిసభలో శ్రీకాళేశ్వరరావు శ్రద్ధాంజలి.

"ఈస్మారకదినంనాడే పోచంపాడు ప్రాజెక్టుకు అడ్డంకులుతీరినట్లు తెలియడం ఒకవిశేషం"

హైదరాబాద్, ఏప్రిల్ 8

"ఆంధ్రులకు వ్యక్తిత్వం, ఆత్మగౌరవం, యావద్దేశఖ్యాతి, తీసుకువచ్చిన ప్రథమగణ్యుడు దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు. ఆయన ఆంధ్రదేశానికి విజ్ఞానవిజయ పెట్టడమే కాక రాజకీయ చైతన్యంఅందించడమే కాక సంఘ సంస్కరణలను, హరిజనోద్ధారణోద్యమాన్ని ప్రవేశపెట్టిన సంఘోద్ధర్త" అని రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ అయ్యరదేవర కాళేశ్వరరావు పేర్కొన్నారు.

ఈ సాయంత్రం శ్రీకాళేశ్వరరావు అధ్యక్షతన ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్వర్యాన పరిషత్తు ఆవరణలో దేశోద్ధారక వర్ధంతి జరిగింది. పోచంపాడు ప్రాజెక్టుకు బొంబాయి ప్రభుత్వం అడ్డంకులుతీరినట్లునేడేబొంబాయినుండి వచ్చిన రాష్ట్ర పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి భగీరథునివలె ప్రాజెక్టును సాధించుకు వచ్చి ప్రకటించడం దేశోద్ధారక వర్ధంతినాడే కావడంఒక విశేషమేనని శ్రీ కాళేశ్వరరావు ప్రస్తావించారు,

నేటిసాయంత్రం నగరంలో గాలిదుమారం, వర్షపాతం సంభవించాయి. అయినా వర్ధంతిసభ నిరాఘాటంగా సాగింది. ఆంధ్రసారస్వత పరిషదధ్యక్షులు డి.సి.సి. అధ్యక్షులునగు శ్రీఎన్. నరోత్తమరెడ్డి ప్రవంగిస్తూ ఇటువంటి అవాంతరాల్నిఅట్టుకొంటూ నగరంలో సాహిత్య సాంస్కృతిక సమావేశాలకనువైన పురమందిరం లేనిలోటు తీర్చడానికి పరిషత్తు ఆవరణలో నిర్మించదలచిన సమావేశ మందిరనిర్మాణం రెండు మూడు దినాల్లో ప్రారంభించబడుతుందనీ వచ్చేయేడు దేశోద్ధారక వర్ధంతిసభ అమందిరంలో జరుపుకొనగలమని ఆశిస్తున్నామనీ ప్రకటించారు

రాష్ట్ర అడవీమత్స్య శాఖలమంత్రి శ్రీ ఎం. పట్టంరాజు, పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు దేశోద్ధారకునికి శ్రద్ధాంజలి సమర్పించారు. నాయకుల్ని గౌరవించుకోడం మన తరంవారు కాకపోయినా ముందుతరం వారైనా పేర్పుకోగలరని వారాశించారు.

[illegible] భాషా రాష్ట్ర ఉద్యమాన్ని హేళనచేసినప్పటికీ యావద్దేశానికీ ఆదర్శమమే కీలకమై సమైక్యతకు స్ఫూర్తికి తావలం కాగలదని యీ నాడు ఆంధ్రప్రదేశావతరణ ద్వారా యావద్దేశానికీ వెల్లడిచేయగలిగిన మన తరానికి నాయకత్వం వహించిన ఆంధ్రోద్యమ ప్రథమగణ్యుడు దేశోద్ధారకుడని శ్రీ అల్లూరి అన్నారు. జస్టిస్ శ్రీ కందా పీమశంకరం దేశోద్ధారకునిద్వారా ఆంధ్రప్రజ ప్రబుద్ధమైన దన్నారు.

శ్రీ తాపీ ధర్మారావు ప్రసంగిస్తూ తాను బనవాడి పత్రికను నడుపుతున్నప్పుడు కీశే గూడవల్లి రామబ్రహ్మ ద్వారా దేశోద్ధారుని అస్తమయ సమయమప్పుడు మొట్టమొదటితెనుగు డాక్యుమెంటరీ నిర్మింపజేసి ఆయనపై విషాదగీతం వ్రాసిన అవకాశాన్ని స్మరించుకున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మహామహుల గుణగణాల్ని అలవరచుకొని దేశాన్ని సమాజాన్ని ఉద్ధీప్తం చేయడమే వారికి సరైనస్మారకాంజలి కాగలదన్నారు.

పరిషదుపాధ్యక్షులు శ్రీ చేపూరి రామానుజరావు ధన్యవాదాలర్పించారు. (మా. వి.)

పోర్చుగల్ అపీల్‌పై తీర్పు

హేగ్, ఏప్రిల్ 8

భారత భూభాగము గుండా తన స్థావరాలలోనికి వెళ్ళుటకు హక్కుగలదని ప్రపంచ న్యాయస్థానముందు పోర్చుగల్ చేసుకొన్న ఫిర్యాదుపై ఈనెల 12న తీర్పు యివ్వబడుతుంది.

.....

బొంబాయిలో శ్రీ నాసర్

బొంబాయి, ఏప్రిల్ 8

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాసర్ పూనానుండి ఇక్కడికి ప్రత్యేక ఐ. ఎ. ఎఫ్. విమానంలో మూడు రోజుల మకాంకైవచ్చారు. శాంతాక్రజ్ విమానాశ్రయంలో గవర్నర్ శ్రీ ప్రకాశ్, ఆర్థికమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా వీరికి స్వాగతం చెప్పారు.

లడక్ సరిహద్దు సంఘటన

మృతుల కుటుంబాలకు సహాయం

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 8

లడక్‌లోని కోంగ్కాకనుమ సంఘటనలో అసువులు బాసిన పదిమంది సరిహద్దు కావలా పోలీసుల కుటుంబాలకు భారత ప్రభుత్వం రు. 20 వేలు మంజూరు చేసినది. సరిసమానంగా ఇవ్వబడిన ఈ మొత్తంకాక జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం కుటుంబం ఒక్కంటికి రు. 1000 చొప్పున ఇచ్చినది.

నాగ తిరుగుబాటుదారు ఫిజో సోదరుని అరెస్టు

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 8

నాగ తిరుగుబాటుదార్ల నాయకుడు ఫిజో సోదరుడు కెవియాలె ఈ మధ్య అరెస్టు చేసుటకి కోహిమాకు తీసుకోపోబడినా పని అక్కడ దర్యాప్తు జరుగగలదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో తెలిపారు

సరిహద్దు సమస్యపై చైనానుండి జవాబు

క్రొత్తఅంశమేమీలేదని ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

ఇండియా-చైనా సరిహద్దు వివాదముపై ఫిబ్రవరి 12 న భారతప్రభుత్వము పంపిన నోటుకు చైనాప్రభుత్వం నుండి సమాధానం అందినదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో తెలిపారు.

వచ్చేసోమవారంచైనాపంపినసమాధానం సభ ముందు ఉంచబడగలదని అందు చైనా తాను ఈవివాదములో పూర్వంనుండి చెప్పుతున్నదానినే వల్లెవేసినదని అంతకన్నా క్రొత్తఅంశము ఏమీలేదని నెహ్రూ వివరించారు.

చైనాపంపిన ఈ లేఖలో చాలా సామ్యమయిన భాష వాడబడినదని ఒక ప్రజాసోషలిస్టు సభ్యుడు అనగా సాధారణంగా ప్రభుత్వాలమధ్య జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలలో సంసమయిన భాషేవుపయోగించబడగలదని ప్రధాని అన్నారు. విదేశీఅతిథులు వచ్చినప్పుడు గూడా వారు పొలైట్‌గా చూడబడుతాంని మాటించారు.

పార్లమెంటుకు ఈ సమాచారము అందకముందే చైనాప్రభుత్వం పంపిన సమాధానాన్ని గూర్చి పత్రికలలో వార్త ప్రకటింపబడటం ఎంతవరకు సమంజసమని ఒక సభ్యుడు ప్రశ్నించాడు. దీనిపై కొంత వాగ్వివాదం నడిచింది.

ఇది సభా హక్కులకు ఎలా భంగకరమో నాకు తెలియరావటంలేదని పత్రికలలో ఏది ప్రచురింపబడాలో ఏది ప్రచురింపబడకూడదో ఆ మేరకు కంట్రోలు చేయగలనని ప్రధాని అన్నారు.

ఒక ప్రతిపక్ష సభ్యుడు:- పత్రికలు కాదు కంట్రోలు చేయబడవలసినది విదేశ వ్యవహారాల మంత్రాంగం.

వీలయినంతవరకు సభకు అన్ని పరిణామాలు పూర్తి సమాచారం అందజేయబడుతున్నదని అప్పుడప్పుడు వార్తాపత్రికలకు మనం ఇవ్వకున్నా సమాచారాన్ని గ్రహించి వారు ప్రచురిస్తూఉంటారని ప్రధాని అన్నారు.

చైనీస్ ప్రభుత్వంపంపినసమాధానాన్ని ఆదేశంగాని, మనంగానిప్రచురించలేదని ఏనాడు దానిని వెల్లడిచేయాలో ఆలోచిస్తున్నామన్నారు నెహ్రూ.

ఏవో పత్రికలలో దీనికి సంబంధించిన సమాచారం ప్రచురితమవడానికి ప్రభుత్వము బాధ్యతవహించదన్నారు. మన దేశం ఆవలివర్గాలనుండి గూడా ఈ సమాచారాన్ని పత్రికలు సేకరించి ఉండవచ్చునని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోనివిశ్వవిద్యాలయాలకు గ్రాంట్లు

పాఠశాలల హాస్టళ్ల నిర్మాణానికి డబ్బుమంజూరీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

ఆంధ్రప్రదేశ్‌లోని మూడు విశ్వవిద్యాలయాలకూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో 1959 డిసెంబరు 31 వ తేదీవరకూ మొత్తం రూ. 94,90,426.75 లు గ్రాంటు యివ్వబడింది. ప్రస్తుత అంచనాల ప్రకారం ద్వితీయ ప్రణాళికా కాలం ఆఖరు వరకూ ఆ మూడు విశ్వవిద్యాలయాలకూ రూ. 80,88,499.29లు యివ్వగలరని ఆశించబడుతున్నది. 1960 జనవరి నుంచి మార్చివరకూ చెల్లించిన రూ. 88,58,862.29 లు కూడ పై మొత్తంలో చేరివున్నాయి.

కేంద్ర విద్యామంత్రి, డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి, లోకసభలో శ్రీ మధుసూదనరావు అడిగిన ప్రశ్నకు యిచ్చిన లిఖిత సమాధానంలో పై సమాచారాన్ని వెల్లడించారు.

పాఠశాలల హాస్టళ్ళు నిర్మించేందుకు యీ క్రింద పేర్కొన్న సంస్థలకు ఇచ్చే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 1959-60 లో మొత్తం 1,750,000 రూ.లు మంజూరు చేశారు. ఆ పాఠశాలల పేర్లు, వాటికి మంజూరైన మొత్తాలు యివి:- శ్రీ వివేకానందా హైస్కూలు, గిద్దలూరు రూ. 25,000. ఫతిమా బాలికల బహుళార్థక సాధక ఉన్నత సెకండరీ పాఠశాల, కాజీపేట 30,000. నవభారతి గురుకుల్ రెసిడెన్షల్ హైస్కూలు, రాజమండ్రి రూ. 45,000. ప్రభుత్వ సైనిక్ శిక్షణ పాఠశాల, పెంటపాడు, 75,000 పై మొత్తాలు 1959-60 లో మంజూరు చేసిన వాయిదా మొత్తాలుగాని ఒక్కొక్క సంస్థకూ ఇవ్వనిర్ణయించిన ఋణ మొత్తం కాదు.

కేంద్ర విద్యామంత్రి, డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి, లోకసభలో శ్రీ ఎం.వి. కృష్ణరావు ప్రశ్నకు యిచ్చిన లిఖిత సమాధానంలో పై సమాచారాన్ని తెలియజేశారు.

కలకత్తా, బొంబాయిల్లో న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీలు

ప్రయివేటు యజమానుల ప్రతిపాదనలకు కేంద్రం అంగీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

న్యూస్ ప్రింట్ తయారుచేసే ఫ్యాక్టరీలనుకలకత్తాలోను బొంబాయిలోను ఏర్పాటుచేసేందుకు ప్రయివేటు పారిశ్రామికులప్రతిపాదనలను భారత ప్రభుత్వం అంగీకరించిందని యీవేళ లోక్ సభలో పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయ్ షా వెల్లడించారు.

ఈ రెండు ఫ్యాక్టరీల్లోనూ రోజుకు వందటన్నుల న్యూస్‌ప్రింటు ఉత్పత్తి చేయబడగలదు.

ప్రభుత్వాధ్వర్యాన నడుస్తున్న నేపా న్యూస్‌ప్రింటు మిల్స్‌లో ఉత్పత్తి రెట్టింపు చేయడానికి ఆలోచింపబడుతున్నదనికూడా మంత్రి తెలిపారు. ప్రస్తుతం నేపా మిల్స్‌లో రోజుకు 200 టన్నుల న్యూస్ ప్రింటు ఉత్పత్తి అవుతున్నది.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో సర్వోదయ వర్గం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గసమావేశం నిన్న జరిగినప్పుడు కొందరు ఎం.పిలతో సర్వోదయ వర్గం ఒకటి ఏర్పాటు చేయబడింది ఈ సర్వోదయవర్గానికి శ్రీ లాలా అచింత్ రాం కన్వీనర్. ఈ యన ఆచార్య వినోబాభావే, సర్వసేవా సంఘాలకు కాంగ్రెసుపార్టీకి మధ్య లయోజన్ అధికారిగా పనిచేశారు.

సోనేపేటిల్లో మొన్న స్వదయ నాయకుడు ఆచార్యభావేను 20మంది కాంగ్రెసు ఎం. పిలు కలిసి మాట్లాడారు.

కాంగ్రెసుపార్లమెంటరీ కార్యవర్గం కొత్త ఎన్నికలకు కార్యక్రమాన్ని కూడానిర్ణయించింది. ప్రతియేడూ ఒక డిప్యూటీ నాయకుడు ముగ్గురు కార్యదిర్శులు, ఒక కోశాధిపతి, 24 గురు అంటే కార్యవర్గంలో 16 గురు లోక్ సభనుండి 8 మంది రాజ్యసభనుండి ఎన్నుకోబడుతారు. ప్రస్తుత డిప్యూటీ నాయకుడు శ్రీ పటేల్.

ఏప్రిల్ 22 వరకు నామినేషన్లు గైకొనబడుతాయి, 23 న పరిశీలన, ఉపసంహరణలగడువు ఏప్రిల్ 25. ఎన్నికలు 26. ఈ ఎన్నికల్ని డాక్టర్ డబ్ల్యు ఎస్. బార్లింగా, టి. సుబ్రహ్మణ్యం, యోగేంద్రసింగ్ నిర్వహిస్తారు.

[illegible] వివాదంలో ఒకని మృతి

బికనీర్, ఏప్రిల్ 8

ఒక భూ వివాద సందర్భంగా నూల్ ఖేరా గ్రామంలో

ఆర్. టి. సి. వర్కర్లసభ

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రసంగం

విజయవాడ, ఏప్రిల్ 8

రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి జాతీయ కార్మిక సంస్థకు చెందిన ఆంధ్రప్రదేశ్ స్టేటు రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ సభలో ప్రసంగిస్తూ కార్పొరేషన్ ఉద్యోగస్థుల స్థితిలో అభివృద్ధి తెచ్చేటందుకు తాను ప్రయత్నించగలనన్నారు. జాతీయీకరణ జరిగిన సందర్భంలో ఉద్యోగాలు పోగొట్టుకొన్నవారి విషయం, సీనియారిటీల విషయం, జీతాలస్కేళ్ళు అమలు మొదలగునవికూడా పరిశీలించగలననియన హామీ ఇచ్చారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావు అధ్యక్షత వహిస్తూ మోటారు కార్మికులు తమ సంఘాన్ని బలపర్చుకోవాలనీ ఇంగ్లాండులో మోటారు కార్మికులు చాలా కీలక స్థానాన్ని ఆక్రమించారనీ చెప్పారు.

డాక్టర్ కోనేరు మధుసూదన్‌రావు మోటారు కార్మికుల తరఫున మంత్రికి స్వాగతం చెప్పారు.

నీళ్ళ ఇబ్బంది తొలగించేపథకము

విజయవాడలోని నీళ్ల కొట్టాములలోని 7 బావులనుంచి లభించే నీటి ప్రమాణం పెరిగిన విషయంలో అబద్ధమేమీలేదని ప్రత్యేకాధికారి శ్రీ అజిత్‌సింగ్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు. వాటర్ వర్క్సు మానో మీటర్లు పరిశీలించగా ఈ విషయం ఋజువైందని ఆయన చెప్పారు.

ఇటీవల మాజీ పురపాలక సంఘాధ్యక్షులు డా॥ చలపతిరావు చేసిన ఒక ప్రకటనలో ఇది "లాగ్‌బుక్" అంకెలన్న మాటను ఆయన ఖండించారు. నీటి సరఫరాలో ఇబ్బందులు గ్రావిటీ టాంకు లేనందువల్లనేనని ప్రస్తుతం 33,00,000 గ్యాలన్ల నీరు లభిస్తున్నదనీ ఇప్పటి బావులలో 2 గొట్టపు బావులను పూర్తిచేయడంతో సుమారు ఎనిమిది వారాలలో 39,00,000 గ్యాలన్లనీరు వరకు పెరగగలదనీ ఆయన ఈ సమావేశంలో వివరించారు.

మొత్తం 100,000 రూపాయల సొమ్ము ఖర్చుకాగల పథకాలను ప్రభుత్వం ఆమోదించినదనీ సరాసరి పని ప్రారంభించగలదనీ ఆయన అన్నారు. గొట్టపు బావులకు కావలసిన కాస్టింగు పైపులవంటి సామగ్రి సిద్ధంగా వున్నదనీ ఆయన చెప్పారు.

బావులలోనూ, పంపుగొట్టాలలోనూ పూడినపాచిని తీసివేసే పని 2 బావులలో పూర్తి అయినదట.

వరాహాలకు ఇంకా రెండు నెలల స్వేచ్ఛ

విజయవాడ వీధుల్లోని వరాహాల స్వేచ్ఛా విహారం గడువు మరి రెండు నెలల పాటు పొడిగించడానికి స్పెషల్ ఆఫీసరు నిశ్చయించారు. దీనికి కారణం పురపాలకసంఘ చట్టంలోని నిబంధనలను ప్రకటించడానికి గడువును తీసుకోవడమే.

రజక సంఘం

శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో రాష్ట్రసంఘ మాజీ అధ్యక్షులు శ్రీ పోతుమూడి మునలయ్యగారి అధ్యక్షతన జరిగిన పట్టణ రజకసంఘ సభలో శ్రీ చించినాడ మీరయ్య అధ్యక్షులు గానూ, శ్రీ కొత్తపల్లివరసింహమూర్తి ప్రధానకార్యదర్శిగానూ మరి 19 మంది కార్యవర్గంగాను ఎన్నుకొన్నారు. (స్వా॥)

దక్షిణ భారతదేశముయొక్క ప్రఖ్యాత పోరూం, నేత్రపరీక్ష కంటి అద్దముల చేయుటలో

"జనతా ఆప్టీషన్"

ఇచ్చట స్వంతము డాక్టర్ లుఖ్మాన్‌గారే కంటి పరీక్ష చేయుదురు. ఈ పోరూం ప్రారంభోత్సవము 1953 న మే మొదటి తేదీ అనరబుల్ ఆరోగ్య వైద్య శాఖామాత్యులు ఆంధ్రప్రదేశ్‌గారి కరకమలములచే కావించబడినది. దేశపు ఈ ఒకే ఒక పోరూంలో రోడ్డు అడ్డురులులేని ప్రశాంత ప్రదేశములో మహిళలు, పురుషులు తమ కంటి జబ్బుల గురించి అభిప్రాయము పొందవచ్చును. కంటిపరీక్షలోను ఔషధములలోను కంటిఅద్దములు చేయించుకొనుటకును ఇతర చోట్లకన్న తక్కువ వెలలో చేయించుకొనవచ్చును. పేద విద్యార్థి, విద్యార్థినులు మరియు ఉపాధ్యాయుల కొరకు అవసరము కన్న మిన్నరియాయతీ ఇవ్వబడును.

(అడ్రసు జ్ఞాపక ముంచుకోండి)

జనతా ఆప్టీషన్

ఆబిడ్ సర్కిల్ నుండి మోజంజాహీమార్కెటుకు పోవురోడ్, నిజాంషాహీరోడ్, మురళీధర్ బాగ్ సమీపము న్యూ వసంత్ విహార్ లాడ్జి ఎదుట, ఫోన్ నెం: 5141.

శార్వరి సం॥ చైత్రశు॥ ద్వాదశి ఉ 5-55 త్రయోదశి తె 5-14
పూ ఫ సా 6-14
రా వ 1-20 మొ: 2-55 వరకు
(శాలివాహన శకము: 20-1-1882)
1960 ఏప్రిల్ 9 శనివారము

"నమ్మదగని వారి నమ్మకయున్నది, తగిన వారినైన దద్ద నమ్మియుండదగదు తన్ను నొరులు నమ్మెడునట్లయుండి యొరుల నమ్మకునికి నీతి".

-భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 ఏప్రిల్ 9
శనివారము

ఆంధ్ర నదీజలాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కామధేనువు, కల్పవృక్షములవంటివి గోదావరి, కృష్ణా నదులు. ఈ రెండు నదులు మన నాగరికతకు, సంస్కృతికి, ఆర్థిక, సామాజిక వ్యవస్థకు ప్రధాన ప్రాతిపదికలైయున్నవి. గత శతాబ్దమున ఆంగ్లదేశీయులైన సర్ ఆర్థరు కాటన్ యీ నదీజలాలను రాష్ట్ర శ్రేయస్సుకు సంపూర్ణముగా ఉపయోగించుకొనుట జరుగవలెనని ఉద్దేశించి, అందుకు తొలిమెట్టుగా ప్రస్తుత గోదావరీ, కృష్ణా డెల్టా ప్రాంతాలను నిర్మాణముజేయించి, ఆంధ్రదేశ చరిత్రలో శాశ్వతముగా ప్రజల కృతజ్ఞతకు పాత్రుడైనాడు. భారతదేశానికి స్వాతంత్ర్యము వచ్చిన తరువాత ప్రజా శ్రేయస్సుకు అనుగుణమైన అనేక అభివృద్ధి ప్రణాళికలను అమలు జేయుట జరుగుచున్నది. ఇందులో కృష్ణానదికి సంబంధించిన నాగార్జున సాగర్ ప్రాజెక్టు, తుంగభద్ర క్రింది రాజోలిబండ ప్రాజెక్టు మొదలైనవాని నిర్మాణము జరుగుచున్నది. ఈవిధముగా కృష్ణ నీరు చాలమట్టుకు ఉపయోగపడుచున్నది. గోదావరి నీరును గూడ యిదేవిధముగా మన రాష్ట్ర ప్రజల అవసరాలకు అనుగుణముగా పూర్తి వినియోగము చేసికొనవలసియుండును. ఇందుకు పోచంపాడు ప్రాజక్టు సమగ్ర నిర్మాణము అమలులోనికి రావలసియుండును. ఈ విషయమై మేము బహుపర్యాయములు సంపాదకీయముగా ఉద్ఘాటించియున్నాము.

ప్రస్తుతానికి పోచంపాడు ప్రాజక్టును మధ్యతరగతి ప్రాజక్టుగా రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిశ్చయించినది. పోచంపాడు ప్రాజక్టు తెలంగాణ ప్రాంతమును సస్యశ్యామలము చేయగల అత్యంత ఉపయోగకరమైన నిర్మాణము, ఈప్రాజక్టు నిర్మాణము పూర్తిగా అమలులోనికి రావలసిన ఆవశ్యకత యెంతయో కలదు. బొంబాయి ప్రభుత్వము పోచంపాడు ప్రాజక్టు నిర్మాణానికి కొన్ని అభ్యంతరాలను తెలిపినది. ఈ అభ్యంతరాలు తొలగించిన తరువాత ప్రస్తుతము ఉద్దేశించిన పోచంపాడు ప్రాజక్టు పని ప్రారంభము కాగలదని ప్లానింగ్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తెలియజేసినది. ఈవిధముగా త్వరలో ప్రారంభము కానున్న పోచంపాడు ప్రాజక్టు నిర్మాణమునకు కొంత అంతరాయము కలిగినది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీఅల్లూరి సత్యనారాయణ రాజు గారు బొంబాయికి వెళ్ళి ఆ ప్రభుత్వముతో యీ విషయమై జరిపిన సంప్రదింపులు ఫలవంతమై, తత్ఫలితముగా బొంబాయి ప్రభుత్వము చేసిన ఆక్షేపణలు తొలగింపబడినవని తెలుసుకొనుటకు సంతోషించుచున్నాము; సత్వరముగా పని ప్రారంభము కాగలదని ఆశించుచున్నాము.

గోదావరీ నదీ జలాలను పొరుగు రాష్ట్రాలకు యీయవలెనని ఒక అభిప్రాయము అప్పుడప్పుడు కొందరు ప్రముఖులు ప్రకటించుట జరుగుచున్నది. తన్నుమాలిన ధర్మము లేదనునట్లుగా మొట్టమొదట మన రాష్ట్రములోని నదుల జలాలను యిక్కడి ప్రజల అవసరాలను దీర్చుటకొరకు వినియోగించుకొనవలసియుండును. మన అవసరాలు తీరిన తరువాత మిగిలిన జలాలు సముద్రములో పడి వృథాయగుటకు బదులుగా పొరుగు రాష్ట్రాల అవసరాల కొరకు వినియోగపడుట బాగుండగలదు. ఈ సందర్భమున ఆంధ్రప్రదేశ్ శాసనసభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారు మద్రాసులో చేసిన ఒక ప్రసంగమునందు "...మద్రాసుకు ఆంధ్ర జలాలను యీయవలెనని కోరుచున్నారు. ఇదియంత సులభమైన సమస్య కాదు,... మొట్టమొదట తెలంగాణమును సస్యశ్యామలము చేయవలెను. లేకపోయినచో విశాలాంధ్రనే కొట్టివేయవలసిరాగలదు. ఇతర రాష్ట్రాలకు వినియోగ సమస్య దాని తరువాతది; గోదావరిమీద పోచంపాడువంటి ప్రాజక్టులను నిర్మించి, తెలంగాణమును అభివృద్ధి చేయవలెను; ఇంకను యితర విషయాలలోకూడ తెలంగాణము చాల వెనుకబడియున్నది. కృష్ణా జిల్లాలో 175 ఉన్నత పాఠశాలలుఉండగా, గుంటూరు జిల్లాలో 250 ఉన్నత పాఠశాలలుఉండగా, నల్లగొండలో ఎనిమిది మాత్రమే యున్నవి; కరీంనగరములో పది, పదునాలుగుకన్న మించి లేవు. కావున తెలంగాణ సస్యశ్యామలమై ఆంధ్రప్రదేశ్‌లోని యితర ప్రాంతాలతో సమముగా అభివృద్ధి చెందువరకు మరొక రాష్ట్రానికి నీరు తరలించు సమస్య లేదు; సొంత ప్రాజక్టులు వదలి అంతర్ రాష్ట్ర ప్రాజక్టులు పెట్టుకోము; తెలంగాణ ప్రాజక్టులన్నియును రాగలవను నమ్మకము కలిగినచో పొరుగు రాష్ట్రానికి నీరు యిచ్చుటకు అభ్యంతరము లేదు" అని ఉద్ఘాటించిన అభిప్రాయము మిక్కిలి సమంజసమైయున్నది.

బస్సులలో సీట్ల రిజర్వేషను

హైద్రాబాద్, ఏప్రిల్ 8

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరోడ్డురవాణా కార్పొరేషన్‌కు చెందిన జిల్లా బస్సులలో సీటు 1కి 25 నయాపైసల చొప్పున చెల్లించి సీట్లను రిజర్వు చేయించుకోవచ్చును. సీటు లభించకపోవడమువల్ల కలిగే నిరాశకు గురికాకుండా బస్సులో నమ్మకముగాసీటు చిక్కించుకోవడానికి యీ ఏర్పాటు వల్ల ప్రయాణికులకు అవకాశము కలుగుతుంది. దూరభారము వెళ్ళే ప్రయాణికులు యీ అవకాశాన్ని వినియోగించుకోవడము మంచిది. ప్రయాణికులు, తమకు సమీపములోనున్న డిపోలలో, ప్రయాణ సమయానికి తగినంత ముందుగానే రిజర్వేషను చేయించుకోవలెను. చెల్లించబడిన రిజర్వేషనుఫీజు ఎట్టి పరిస్థితుల్లోనూ వాపసు ఇవ్వబడదు.

మలేరియాతో పోరాటం

ప్రజల కార్యక్రమమే

గవర్నర్ భీంసేన్‌సచార్ రేడియో ప్రసంగం

హైద్రాబాద్, ఏప్రిల్ 7

ప్రపంచ ఆరోగ్య దినం - 1960 ఏప్రిల్ 7 వ తేదీ - ప్రారంభోత్సవ సందర్భంగా రాష్ట్ర గవర్నరు ఆకాశవాణి హైద్రాబాదు కేంద్రంనుంచి 6వ తేదీ సాయంత్రం మాట్లాడుతూ దిగువ సందేశాన్నిచ్చారు:

"ప్రపంచ ఆరోగ్య సంస్థ 12 వ వార్షికోత్సవ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలనుద్దేశించి మాటాడగలందులకు నాకెంతో ఆనందంగా వుంది. ఇది ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యం క్రింద ఏర్పాటుచేయబడిన అంతర్జాతీయసంస్థ అనీ, యావత్ ప్రపంచ ప్రజల ఆరోగ్యాభివృద్ధికి యీసంస్థ దీటుబూనిందనీ మీ కందరకూ తెలిసిందే. ఈ బృహత్ సంస్థ 1949 ఏప్రిల్ 7 వ తేదీన ఆకార రూపంలోకివచ్చింది. అప్పటినుంచికూడ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7 వ తేదీని భూమండలమంతటా ప్రపంచ ఆరోగ్య దినంగా చేసుకుంటున్నాము. ప్రజలదృష్టిని మరల్చి, సత్యత్వరాలు అమలు పరుస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలలో ప్రజల ఉత్సాహాన్ని ఇనుమడింపజేయటానికి యీ సంవత్సరానికొక నినాదాన్ని తగిన విధంగా ఎన్నుకుంటూ వుంది. "మలేరియా నిర్మూలన - ప్రపంచానికే సవాలు" అన్నది యీ సంవత్సరపు నినాదం. మన భారతపౌరులకు యీ నినాదం ప్రత్యేక ప్రాముఖ్యమును కూడుకొనిఉంది. కారణం - ఇలాంటి బ్రహ్మాండమయిన మలేరియా నిర్మూలన కార్యక్రమాన్ని భారతదేశములో చేపట్టిన విధంగా ప్రపంచంలోని మరే దేశంలోనూ చేపట్టలేదు.

శతాబ్దాల తరబడి మలేరియామానవుడి బద్ధవిరోధిగా వస్తూంది. ప్రపంచమంతటా యీజబ్బుతో బాధపడుతున్న వారిసంఖ్య 1953 లో 35 కోట్లున్నట్లు అంచనా వేయబడింది. మృత్యువువాత పడుతున్న వారి సంఖ్య 35 లక్షలు. 1957 నాటికి మలేరియా వ్యతిరేక చర్యల ఫలితంగా బాధపడుతున్న మొత్తం సంఖ్య 20 కోట్లకు, మరణాల సంఖ్య 20 లక్షలకు దిగజారిపోయింది. మనదేశంలో ప్రజారోగ్యసమస్యలన్నింటిలోకి మలేరియా అతిముఖ్యమైనది, అవశ్యకమయినదిగా తయారయింది. 1947 కు ముందు అంటే భారతదేశం విడిపోకముందు, 10 కోట్ల మంది మలేరియాతో బాధపడుతూ ఉండేవారనీ, ఏటా 10 లక్షల మంది దాకా చనిపోతూ వుండేవారని అంచనా. ఇలా యీజబ్బుకు ఆహుతిగావటంవల్ల, వీరు చేయదగిన పనిరోజులు తగ్గిపోవటంతో దేశానికి సంవత్సరం సంవత్సరం 1000 కోట్ల రూపాయల ఆర్థిక నష్టం కల్గుతూ ఉంది. అంతే కాకుండా, మలేరియా మూలముగా చనిపోయినవారు గాక, మలేరియా మరల మరల సోకటంవల్ల అది క్షయ, న్యుమోనియాలాంటిఇతర జబ్బులకు దారితీసి, అందువల్ల మరి కొంతమందిని పొట్టనపెట్టుకునేది.

కేంద్ర ప్రభుత్వం జాతీయ మలేరియాఅదుపుకార్యక్రమాన్ని 1953లో ప్రవేశపెట్టకమునుపే, ఐక్యమద్రాస్ రాష్ట్రంలో 1925 నుంచి, పూర్వ హైద్రాబాదు రాష్ట్రంలో 1929 నుంచి కూడా మలేరియా వ్యతిరేక చర్యలు అనేక రూపాలలో కొనసాగించబడ్డాయి. పూర్వ హైద్రాబాదురాష్ట్రములో జాతీయ మలేరియా అదుపు కార్యక్రమానికి రెండిన ఆరుయానిట్లు 1953 లో ఏర్పరుపబడ్డాయి 1956లో ఆంధ్రప్రదేశ్ అవతరించటంతో అందులోని మూడు యూనిట్లు యీరాష్ట్రానికి మిగిలిపోయాయి. ఈ మూడు నిర్మల్, నిజామాబాదు, వరంగల్లులలో పెట్టబడినయ్. ఒక్కొక్క యూనిట్ 10 లక్షల మంది ప్రజలను మలేరియా నుంచి కాపాడటానికి తలపెట్టబడింది. ఆంధ్ర ప్రాంతంలో అలాంటి యూనిట్లు ఆరు ఉన్నాయి. ఇందులో రెండు భద్రాచలం, విశాఖపట్నము ఏజన్సీ ప్రాంతంలోని దుమ్ముగూడెం, అరుకులోయలోనూ, తతిమ్మానాలుగు విశాఖపట్టణం, విజయవాడ, నెల్లూరు, అనంతపురంలలోనిమామూలుప్రాంతాలలో పెట్టటం జరిగింది.

సత్ఫలితాలు

1953 నుండి 1957 వరకు కొనసాగించబడిన జాతీయ మలేరియా అదుపు కార్యక్రమం అన్నివిధాల చాలసత్ఫలితాలను ఇచ్చింది. 1953 కు మునుపు పూర్వ హైద్రాబాదు రాష్ట్రములోని అనేక గ్రామాలలో మలేరియాతో బాధ పడుతున్న పిల్లల సంఖ్య 70, 90 శాతం మధ్యఉండేది. అలాంటిది 1957 నాటికి వీరి సంఖ్య 30, 40 శాతానికి తీసుకురాబడింది. దీన్నిబట్టి యీ గడువులో వ్యాధి తీవ్రత సగానికి తగ్గించబడిందని బోధపడుతోంది. ఈ విజయం పూర్తిప్రోత్సాహాన్ని వ్యవటమేగాకుండా మలేరియాను వైద్యశాస్త్రం పూర్తిగా నిర్మూలించగలదని ప్రత్యక్షంగాఋజువు పరచింది.

ఈ సమయంలోనే, కేంద్రప్రభుత్వం మలేరియా నిర్మూలనకు పంచవర్ష ప్రణాళికలలో ఎక్కువ ప్రాధాన్యమివ్వటానికినిర్ణయించింది. అమెరికాకు చెందిన సాంకేతిక సహకారసంస్థ సహకార, సహాయాలతోమలేరియానుదేశమంతటా పూర్తిగా నిర్మూలించటానికి 1958 ఏప్రిల్ నుండి ఒక పథకాన్ని చేపట్టాం. ఈ సందర్భంలో ఒక అవాంతర పరిస్థితి ఏమిటంటే, కొన్ని ఇతర దేశాలలో మలేరియాక్రిములను కలిగివున్న దోమలు నివారణ చర్యలకు ఎదురు తిరుగుతున్నాయనేది. అంటే యీ ప్రమాదకరమయిన రోగాన్ని నిరోధించటానికి చర్యలు అతి వేగంగానూ, అత్యావశ్యకంగాను తీసుకోవాలని అర్థము చేసుకోవలసి వస్తుంది. గత సంవత్సరం మార్చిలో జరిగిన తృతీయ ఆసియా మలేరియా సమ్మేళనంలో మన ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూచెప్పినట్టు, నిదానముగా తీసుకోవటంవల్ల పెద్ద ప్రమాదం. నివారణ సాధనాలకు విరోధి అలవాటు పడిపోతాడు. అప్పుడు వశ్యం చేసుకోవటం సులభంగాదు. మనదేశంలో వీలయినంతత్వరితగతినిమలేరియానుపూర్తిగా నిర్మూలించటం మనకు సాధ్యమవుతుందని మన ఆశ.

మలేరియా నిర్మూలన పథకం తృతీయ సంవత్సరంలో మనం ప్రవేశించుతున్నాం. అన్నిరాష్ట్రాలలోనూ త్వరలో ఒక సంస్థ స్థాపించబడబోతోంది. ఈ సంస్థ పక్షం రోజుల కొకసారి ప్రతి ఇంటికి వెళ్ళి రోగ సూచన లేవయినా ఉంటే కనుగొని, రోగుల రక్తంలోని మలేరియాక్రిములను నాశనం చేయటానికి తగిన చికిత్స సదుపాయం కలుగజేస్తుంది. ఈ సందర్భంలో శోధితల దృష్టికి నేనో విషయం గుర్తు చేయదలచాను. మనం చేపట్టిన ఇంత బ్రహ్మాండమయిన మలేరియా నిర్మూలన కార్యక్రమం యొక్క విజయము సామాన్య ప్రజల హృదయపూర్వక, ఉత్సాహము, సహకారముమీదఆధారపడి ఉంది. ఇది ప్రజా కార్యక్రమము. దాని ప్రయోజనాన్ని ప్రజలు అర్థము చేసుకొని, మనఃపూర్వకమైన సహకారంఅందించినపుడే విజయాన్ని సాధించగలం. ఈ రాష్ట్ర ప్రజలు ప్రజారోగ్యశాఖాధికారులకు బ్రహ్మాండమైన చేయూతనిచ్చి, శతాబ్దాలుగాదేశాన్ని పీల్చుకు తింటున్న యీ ఘోరచారుణ హంతకురాలిని పూర్తిగా నిర్మూలించి విజయానికి కారకులౌతారని నానమ్మకం.

సంఘ సంస్కరణ సమ్రాట్ శ్రీ సింగారపు దామోదరం గుప్త షష్టిపూర్తి మహోత్సవము యీ నెల 9వ తేదీన సికింద్రాబాద్ పౌరుల పక్షమున జరిగినది.

సంఘవిద్రోహచర్యలు

కావించిన కాంగ్రెసువారు

సబ్‌కమిటీద్వారా విచారించి చర్యతీసుకోవాలని మెట్పల్లి సభలో సూచన

మెట్పల్లి, ఏప్రిల్ 8

మెట్పల్లియందు ఏప్రిల్ 4 న శ్రీ అన్నంరాజరెడ్డి (కరీంనగరంజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి) అధ్యక్షతన ఇంతవరకు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకముగపోయిన మాజీకాంగ్రెస్ వాదుల సమావేశము జరిగెను. అధ్యక్షులు భారత దేశమును అభివృద్ధికి తెచ్చుటకు కాంగ్రెస్ పార్టీ తప్ప మరే పార్టీ లేదనీ మీరింతవరకు కాంగ్రెస్ పార్టీని వదలి యెన్నియో పార్టీలు చూచియున్నారనీ మీరుమళ్ళీ కాంగ్రెసులో పునః ప్రవేశము కోరదలచినందుకు సంతసించుచున్నాననీ అన్నారు.

శ్రీ డి. హన్మంతరావు (ఎం. ఎల్. ఏ) మాట్లాడుచు తాను అన్ని పార్టీల చవిచూచి పునః కాంగ్రెస్‌లో ప్రవేశించినానని చెప్పుచు - మీలో ఎవ్వరికయిన యేమైనశంకయున్న ప్రశ్నించవచ్చునని కోరిరి. శ్రీ పి. హన్మంతరావు (వెల్లాల మండలకాంగ్రెస్ అధ్యక్షులు) అధికారమునందుగలకాంగ్రెస్ కార్యకర్తల చర్యలపైనను రానున్న కార్యకర్తలచర్యలపైనను వారువారు గావించిన సంఘ విద్రోహ చర్యలను పరిశీలించుటకు ఒకసబ్ కమిటినిఏర్పరచి వారి నివేదిక ప్రకారము దోషులకు బాధ్యతగలపదవులనప్పగించకకొంతకాలము క్రమశిక్షణ అలవడువరకువారిని దూరముగ యుంచిన కాంగ్రెస్ ప్రతిష్ఠ యినుమడించగలదని సూచించిరి. ఇది గ్రహించి శ్రీ డి. హన్మంతరావు తాను త్వరలోనే ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్.నరోత్తమ రెడ్డిని తీసుకొనివచ్చి అన్ని విషయములపై చర్చించి అటువంటివారిపై గట్టి చర్య తీసుకొనుటకై ప్రయత్నించగలనని చెప్పిరి.

శ్రీ రావినారాయణరెడ్డివంటి

ఉత్తములకు కమ్యూనిస్టు

పార్టీలోస్థానంలేదు

ఆయనకాంగ్రెస్‌లో చేరాలని మాజీమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఉద్బోధ

భువనగిరి, ఏప్రిల్ 8

ఏప్రిల్ 3 వ తేదీరాత్రి మండలి కాంగ్రెసు అధ్యక్షుని అధ్యక్షతలో కమ్యూనిస్టుల కంచుకోటగా పరిగణించబడే బొల్లేపల్లి గ్రామంలో బహిరంగసభజరిగింది. సుమారు 10, 12 గ్రామాలనుండి 8,000 మంది ప్రజలు హాజరయినారు.

జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వరకాంతం రామలింగారెడ్డి నల్లగొండ జిల్లా కమ్యూనిస్టులకు ఎర్రకోట అని చెప్పుకొని విర్రవీగే రోజులు పోయినవన్నారు. ప్రజలు కమ్యూనిస్టుల అరాచక చర్యలనూ, మోసాలను, కల్లబొల్లి మాటలలోని నగ్నసత్యాన్నీ గుర్తించారు. ఇటీవలి పంచాయతీ ఎన్నికలలో చిత్తుగా కమ్యూనిస్టులు ఓడిపోయారు. ఇకకమ్యూనిస్టులఆటలు సాగవు.

శ్రీ గడ్డంపల్లి నారాయణరెడ్డి, ఎం. ఎల్. ఏ. (దేవరకొండ) ప్రసంగిస్తూ ఏపార్టీవారైనా గ్రామాభివృద్ధికి పాటు పడాలనీ ప్రణాళికా కార్యక్రమాల్ని జయప్రదం చేయడానికి పూనికచేయాలనీ అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం అయ్యరు, గోపాలరెడ్డి, శాంతిరెడ్డి, వెంకటపాపిరెడ్డి గారలు కూడ పంచవర్ష ప్రణాళికలు, అధికార వికేంద్రీకరణనుగురించి వివరించి ప్రజలకు కర్తవ్యబోధచేశారు.

మాజీ వ్యవసాయమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టులు చేసిన అరాచకాలను, అవినీతి ఘట్టాలను వివరిస్తూ, రావినారాయణరెడ్డి గారివంటి ఉత్తములు కమ్యూనిస్టుపార్టీలో ఎలా చేరారో ఊహాతీతంగా ఉందన్నారు. ఇప్పటికయినా వారుకమ్యూనిస్టుపార్టీనివిడచి కాంగ్రెసులో చేరుటకు ప్రజలు ఒత్తిడి చేయాలనీ, అంతాకలసి వారి నాహ్వానించాలనీ అన్నారు.

నల్లగొండజిల్లాలో కాంగ్రెసు సంస్థ బలంగా పనిచేస్తున్నదనీ, గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికమెజార్టీ వచ్చిందనీ ఆయనన్నారు. ప్రజలు కాంగ్రెసు ప్రభుత్వం చేస్తున్న కృషిని గుర్తించారన్నారు. ఎన్నికల్లో గెలిచినా, ఓడినా అన్ని పార్టీలవారూ కలసి పనిచేయాలన్నారు

తాలూకా కాంగ్రెసు ప్రముఖ నాయకులు శ్రీ తుమ్మల లక్ష్మారెడ్డి ధన్యవాదాలర్పించారు.

శ్రీ రావి వాసుదేవరెడ్డి వివిధ గ్రామాలనుండి వచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యకర్తల సమావేశం

సాయంత్రం జరిగిన కార్యకర్తల సమావేశానికి శ్రీ ఎస్. కూచిరెడ్డి (పి. సి. సి. సభ్యులు) అధ్యక్షత వహించారు. భువనగిరితాలూకా రైతుకూలీ నాయకులు శ్రీ తుమ్మల లక్ష్మారెడ్డి, శ్రీ తిమ్మారెడ్డికి కార్యకర్తల్ని పరిచయం చేశారు. శ్రీ రావి వాసుదేవరెడ్డి కృషి వలన శ్రీ రావి నారాయణరెడ్డి స్వాగ్రామం బొల్లేపల్లిలో నేకమ్యూనిస్టులకు స్థానం లేకుండాపోయిందన్నారు.

జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీవరకాంతం రామలింగారెడ్డి జిల్లాలో సంస్థను పటిష్ఠం చేయడానికి కార్యకర్తలు శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు.

పోచంపాడు ప్రాజెక్టు

అభ్యంతరాలు తీరినట్లే

త్వరలోనే అంగీకారం ప్రకటింపబడుతుందని

పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి వివరణ

హైద్రాబాదు, ఏప్రిల్ 8

పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం విషయమై బొంబాయి ప్రభుత్వం తెచ్చిన ఆక్షేపణలన్నీ పరిష్కారమయినట్లేననీ ఇక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 18 కోట్ల విలువచేసే పోచంపాడు ప్రాజెక్టు పనిని ప్రారంభించవచ్చుననీ యీ వేళ పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు తెలియ బరిచారు.

బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్, బొంబాయి పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ డి. ఎస్. దేశాయిలతో చర్చలు జరిపి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు నేడు హైదరాబాద్ తిరిగి వచ్చారు.

పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణానికి చెందిన కొన్ని విషయాల్ని యిక్కడి అధికారులతో చర్చించి తెలుసుకోడానికి బొంబాయి ప్రభుత్వ సూపరింటెండింగ్ ఇంజనీర్ త్వరలో హైదరాబాద్ రానున్నట్లు శ్రీ అల్లూరి తెలిపారు. ఆ తరువాత బొంబాయి ప్రభుత్వం తన అంగీకారాన్ని ప్రకటించగలదని ఆయన చెప్పారు.

తనకూ బొంబాయి మంత్రులకూ మధ్య జరిగిన చర్చలు చాల సుహృద్భావ పూర్వకంగా జరిగాయని శ్రీ అల్లూరి ప్రకటించారు. సందేహాలు, దురభిప్రాయాలను పరిష్కరించుకోడంలో బొంబాయి మంత్రులు చాల తోడ్పడ్డారనీ ఆంధ్రప్రదేశ్ వంటి కొత్త రాష్ట్రపు కష్టాలూ అవసరాలూకూడా వారు గమనించారనీ మంత్రి శ్రీ అల్లూరి అన్నారు.

పోచంపాడు ప్రాజెక్టువల్ల తెలంగాణలో 8 లక్షల ఎకరాలకు సేద్యమవుతాయి.

రేపాల గ్రామంలో

వైజ్ఞానిక మహాసభలు

రేపాల, ఏప్రిల్ 8

నల్లగొండ జిల్లా హుజూర్‌నగర్ తాలూకా, రేపాలగ్రామంలో ప్రతి సంవత్సరము ఫాల్గుణ మాసంలో స్థానికలక్ష్మీనరసింహస్వామివారి ఉత్సవములు 10 రోజులు జరుగుతాయి. ఈ ఉత్సవాలను గ్రామస్థులే ఒక కమిటీగా ఏర్పడి విరాళాలను పోగుచేసి నిర్వహిస్తున్నారు. ధర్మకర్త శ్రీమునగాల రాజాగారు కొంత మొత్తాన్నిస్తున్నారు. ఈ ఉత్సవాల సందర్భంలో స్థానిక గ్రామ వెలుగు సమాజంవారు వైజ్ఞానిక మహాసభలు, ప్రదర్శనలంటూ ప్రముఖుల ఉపన్యాసాలను, వివిధ సమాజాల నాటకప్రదర్శనలను గత 8 ఏండ్లనుండి ఏర్పాటుచేస్తున్నారు. ఈ సంవత్సరము కమిటీ ప్రధాన గ్రామ వెలుగు సమాజంవారు ఈ కార్యక్రమాలను వారం రోజులు నిర్వహించారు. లక్షలాది ప్రజలు ఈ కార్యక్రమాలను చూచి ఆనందించాలనే ఉద్దేశ్యంతో ఈ సంవత్సరము ఉచిత ప్రదర్శనలివ్వడం ఎంతో సాహసమైనదని.

శ్రీయుతులు వేదం రాధాకృష్ణమూర్తి, సుంకర లక్ష్మీనర్సయ్య, వి. పాపిరెడ్డి, కె. వి. ప్రసాద్, చివలూరి లక్ష్మీనరసింహాచార్యులు, వారణాసి వెంకటనారాయణ శాస్త్రి, కోదాటి నారాయణరావు, డాక్టరు శర్మ (స్థానిక ప్రముఖులు) యం. సూర్యభగవానులు (హెడ్మాస్టరు, నడిగూడెం హైస్కూలు), సి. వి. నరసింహారెడ్డి నల్గొండ జిల్లా పబ్లిసిటీ అసిస్టెంటు) తురగా కృష్ణమోహన్‌రావు (ప్రవీణ్) వట్టికోట ఆళ్వారుస్వామి (దేశోద్ధారక గ్రంథమాల), ఎ. ఆర్. కృష్

నేడే మ॥ 2-30 గంటలకు

బ్రహ్మాండమైన విడుదల

కుటుంబములకు ఉత్తమ చిత్రము.

తెలుగు చలన చిత్రములోమొదటిమహామూర్ ప్లేబ్యాక్‌ను ప్రథమ పర్యాయము విని ఆనందించండి!

తారలు: కృష్ణకుమారి, బాలయ్య, రమణారెడ్డి,సూర్యకాంతం, శోభనాచల్మ, మిక్కిలినేని, మీనాకుమారి, హర్‌నాథ్.

శాంతేశ్వర్ ??? సికింద్రాబాద్. హైదరాబాదు

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

(Nima) —ఉదయశ్రీ విడుదల.

26 వ సంయుక్త వారము



పాకర్- హైదరాబాదు సెలెక్ట్- బొల్లారం

ఆటలు: 2-00, 6-00, మరియు 9-45 గం॥

13 వ వారం: సుందర్-ఖమ్మం.
8వ „ కృష్ణ-సూర్యాపేట,
2వ „ రాధాకృష్ణ-మహబూబునగర్.

(Trupix) ఫస్ట్ ఇండియా రిలీజ్.

సంక్షిప్తవార్తలు

బెంగుళూరులో నాసర్

బెంగుళూరు, ఏప్రిల్ 7: ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ నేటి మధ్యాహ్నం మైసూరునుండి యిక్కడికి వచ్చారు. ఆయనకు ముఖ్యమంత్రి యితర ప్రముఖులు ఘనస్వాగతమిచ్చారు. గవర్నర్ మైసూరునుండి ఆయనవెంట ఉన్నారు. ఆయన విమానాల ఫ్యాక్టరీని చూశారు.

ఆఫ్రికాలో రెండు చర్చిల దగ్ధం

పోర్టు ఎలిజబెత్, ఏప్రిల్ 7: ఇక్కడికి సమీపంలోఉన్న వాల్మర్ పట్టణంలోని రెండు చర్చిలు నేటి తెల్లవారు జామున తగలబెట్టబడినవి. అందులో ఒకటి పూర్తిగా కాలిపోయింది. ఆఫ్రికన్లు యిండ్లలోనే ఉండి పోవాలనే ఉద్యమాన్ని ప్రారంభించారు.

బర్మాషెల్ అభివృద్ధి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: తమ బొంబాయి రిఫైనరీని 260 లక్షల టన్నులనుండి 389 లక్షల టన్నులకు హెచ్చింపాలనే బర్మాషెల్ ఆయిల్ కంపెనీ ప్రతిపాదన పరిశీలనలో ఉందని నేడు లోకసభలో గనులు, చమురు మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా, శ్రీమతి మఫిదా ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

బీహార్ స్పీకరుపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదన

పాట్నా, ఏప్రిల్ 7: బీహార్ శాసన సభాస్పీకర్ శ్రీ బింధేశ్వరీ ప్రసాద్ వర్మపై శ్రీ రామానంద తివారి (పి.ఎస్.పి.) నేడు అవిశ్వాస తీర్మానాన్ని శాసనసభలో ప్రతిపాదించారు. "తన స్పీకర్‌ను పదవినుండి తొలగించాలి" అని మాత్రమే తీర్మానంలోఉంది. ఈ విషయమై పి.ఎస్.పి. జార్ఖండ్,జనతా, కమ్యూనిస్టుపార్టీల సభ్యులు నోటీసు యిచ్చారు.

వర్ణ విచక్షణకు సిలోన్ విమర్శ

కొలంబో, ఏప్రిల్ 7: సింహళ ప్రధాని డడ్లీ సేనా నాయకే నిన్న పార్లమెంటులోప్రసంగిస్తూ దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరించే వర్ణ వివక్షణ విధానాన్ని సింహళం తీవ్రంగా విమర్శించినదన్నారు. పార్లమెంటును రద్దుచేయాలని పయ్యిడేశానుగవర్నరు జనరల్‌కు సలహాయివ్వడంలేదన్నారు.

కేంద్ర సంఘ సంక్షేమబోర్డు సేవా ప్రశంస

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7. కేంద్రవిద్యా మంత్రి డా॥ కె.ఎల్ శ్రీమాలి నేడు లోకసభలో స్త్రీలు,పిల్లలకొరకు కేంద్ర సాంఘిక సంక్షేమబోర్డుచేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈఅంశంపై సభలో అరగంటపాటు చర్చజరిగింది.

అహింసామార్గమే శరణ్యం

ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడిక్కడొక గోష్ఠిలో మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ సమస్యల్ని పరిష్కరించడంలో రాజీ పద్ధతుల్ని ప్రయోగించాలి గాని వివాదాలతుదిగ రాదన్నారు.

లండన్‌లో శ్రీకృపలానీ

లండన్, ఏప్రిల్ 7. అమెరికాలో ఆరువారాలపాటు పర్యటన జరపబోతూ భారత ప్రజాసోషలిస్టునాయకుడు ఆచార్య కృపలానీ నేడిక్కడికి వచ్చారు. ఆయనవెంట ఆయన సతీమణి భారత కాంగ్రెసు కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి సుచేత కృపలానీ ఉన్నారు.

నగరవార్తలు

మిచిగన్ సంఘ సేవకురాలు కుమారి హాట్జల్ రాక

అమెరికాలోని మిచిగన్ రాష్ట్రీకరక్షన్ కమిషన్ సభ్యురాలు కుమారి ఎలియనోర్ హాట్జల్ యిటీవల హైదరాబాదు వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్ డిస్ ఛార్జుడ్ బైదీల సహాయ సంఘాన్ని సందర్శించి అక్కడి పనిని ప్రశంసించినది.

గత 10 సంవత్సరాలలో అమెరికాలో శైశవ సంస్కరణ విషయమై చాలా సంతృప్తికరమైన అభివృద్ధి జరిగిందన్నారు.

నృత్య, సంగీత తరగతులు

సికింద్రాబాద్‌లోని మహిళా నవజీవన సేవా సదన్ వారు కథక్ భారత నాట్యంలోనూ శాస్త్రీయ సంగీతంలోనూ తరగతుల్ని నిర్వహించాలని నిర్ణయించినది. సికింద్రాబాద్‌లోని బాలికలు, స్త్రీలకొరకు సాయింత్రం 5-30 నుండి 6-30 వరకూ యిచ్చివిధ్య హెచ్చబడుతాయి. సికింద్రాబాద్‌లోని పూనంచంద్ కోఠారీ భవనంలోని సేవాసదన్ ఆర్గనైజర్‌ను యీతరగతులలో చేరగోరువారు సంప్రతించాలి.

ఫ్రీ ప్రైమరీనింగ్ కోర్సు

ఆంధ్ర, ఉస్మానియా, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయాలనుంచి యోగ్యులైన అభ్యర్థుల్ని ఎన్నుకోబడటానికి వీలుగా 1960 ఆగస్టు-సెప్టెంబరులో జరిగే యు.పి.ఎస్.సి. పరీక్షకు కూర్చొనదలచిన యీ విశ్వవిద్యాలయాల విద్యార్థులకొరకు 1960 మే 2 నుంచి జూన్ 11 వ తేదీవరకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రీప్రైమరీనింగ్ కోర్సు నిర్వహింపబడగలదని ఉస్మానియా విశ్వవిద్యాలయసాయుధ దళాల ప్రీ ప్రైమరీనింగ్ కోర్సు డైరెక్టరు ప్రకటిస్తున్నారు. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించడానికి మూడు విశ్వవిద్యాలయాల రిజిస్ట్రార్లకు అధికారం ఇవ్వబడింది. తమతమ విశ్వవిద్యాలయాలకి చెందిన అభ్యర్థుల నుంచి వీరు దరఖాస్తులుతీసుకుంటారు. తిరుపతి, అనంతపురం, గుంటూరు,కాకినాడ, వాల్తేరు, హైదరాబాదులలో 1960 ఏప్రిల్ 18 వ తేదీ, 29 వ తేదీల మధ్య అభ్యర్థులను ఇంటర్వ్యూచేసి, ఎన్నికచేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి.

మోటారు శకటాల రిజిస్ట్రేషను

అన్నిరకాలైన మోటారు శకటాలకు 1960-61 వ సంవత్సరానికిటాక్స్ టోకెన్లను జారీచేసేపని 1960 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి ఆరంభింపబడిందని మోటారు శకటాల యజమానుల సమాచారార్థం తెలియజేయడమవుతున్నది. ఇవి హైదరాబాదులోని పోలీసు కమీషనరు కార్యాలయంలో ఇవ్వబడుతున్నవి. మోటారు శకటాల రిజిస్ట్రేషను పుస్తకాల కాలపరిమితిని పొడిగించేపని త్వరిత గతిని జరిగే నిమిత్తం యీ సంవత్సరం "కౌంటర్ సిస్టమ్" అనే పద్ధతి ప్రవేశపెట్టబడింది. నిర్ణీత గడువులోపుగా పన్నులు చెల్లించనట్లయితే 1960 ఏప్రిల్ 15 వ తేదీ నుంచి అపరాధ రుసుం తీసుకోబడుతుంది, రిజిస్ట్రేషను పుస్తకాల కాలపరిమితి పొడిగింపునకు సంబంధించిన యావత్తుపనికూడా పోలీసుకమీషనరు కార్యాలయంలోనే జరుగుతున్నందువల్ల రిజిస్ట్రేషను జరిగే కాలంలో లోగడ జరిగినట్లుగా ఇప్పుడు సికింద్రాబాదులో తాత్కాలికంగా ప్రాంతీ కార్యాలయం ఏర్పాటుచేయబడలేదు. పని వేగంగా జరగడానికి యీవిధంగా చేయబడింది.

నాగాసమస్యపై చర్చల వైఫల్యం

ఇండియానుండి విడివడాలని తిరుగుబాటుదార్ల వాంఛ

షిల్లాంగ్, ఏప్రిల్ 8

కోహిమానుండి 40 మైళ్ల దూరములోఉన్న విశ్వేమా గ్రామములో ఏప్రిల్ 4 వ తేదీన నాగ సమస్య యొక్క రాజకీయ ఒప్పందం గురించి నాగ ప్రజాసదస్సు ప్రతినిధులమధ్య మరియు నాగ తిరుగుబాటుదారుల మధ్య జరిగిన చర్చలు విఫలమైనవని అధికార పూర్వకంగా తెలుస్తున్నది. ఇండియన్ యూనియన్‌లో నాగ ప్రత్యేకరాష్ట్రంగురించిన సమస్యలపైన తిరుగుబాటుదార్ల నాయకులైన రెవరెండ్ మెస్యూ మరియు జాషీలతో నాగ ప్రజాసదస్సు నాయకులు చర్చించారు. నాగతిరుగుబాటుదార్లుప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్నారు భారత యూనియన్‌లో నాగ ప్రత్యేకరాష్ట్ర నిర్మాణ ప్రతిపాదనను కనుక నాగ తిరుగుబాటుదార్లు ఒప్పుకొనకపోతే తాము 1959 అక్టోబర్‌లో మోకోల్‌చంగ్ సమావేశంలో ఆమోదించిన తీర్మానం ప్రాతిపదికగా భారతప్రభుత్వంతో సంప్రదించ గలమని నాగప్రజాసదస్సు నాయకులు ప్రకటించారు. ఈ సదస్సు నాయకులు నేడు అస్సాం గవర్నర్ జనరల్ త్రివగేశ్‌తోకలువనున్నారు.

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

40.4 మీ (740 కిలోసై)

ఏప్రిల్ 10 ఆదివారం

ఉ॥ 6-30సుప్రభాత్ (రి),కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-1 కసంస్కృత కార్యక్రమం (విజయవాడనుండి రిలే),7-30 ఎస్.వి. దేశపాండే లాగ్‌లలిత్, 7-45 సంగీత శిక్షణ,8-0అం.వా,8-15హిం.వా,8 30 వాద్యసంగీత్,8-45పిల్లలకి కొత్తఉర్దూ పాటలు,9-00 "బచ్చోంకేలియే" పిల్లలకు (ఉర్దూ), 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ (రి), 1-00 రంగవల్లి స్త్రీలకార్యక్రమము కుటుంబములో హాస్యఘట్టాలు మీరుకోరిన పాటలు ఇష్టాగోష్ఠి మంగళం. 1-30 విశ్వవిద్యాలయాలకు (విజయవాడ నుండిరిలే), 1-50 తె.వా, 2-00 శాస్త్రీయసంగీత్ (రి), 2-10 ఉ.వా, 2-20 బాలవినోదం పిల్లలకార్యక్రమం. 3-00 తరుణ భారతి, యువజనుల కార్యక్రమము, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 నాటిక (ఉర్దూ), 8-00 చిత్రసీమ(రి), 8-30 (ఢిల్లీనుండి రిలే), 8-45 ఎస్ వి. దేశ్‌పాండే,9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 మీనా సక్సేనా భజన్ గీత్ (ఎ రి). 9-45 (రైల్వేవారము). 9-55 తె ఎమ్. డొమింగో: వయొలిన్, 10-00 ఎస్. వి దేశ్‌పాండే, 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

48.08 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 6-45 ఎస్.ఎస్. శ్రీనివాసన్ వేణువు: 9-30 ప్రసార సమాప్తి.

30.96 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతము (రి), 2-20 హైదరాబాద్ ఎ వలె 3-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎస్.ఎస్. శ్రీనివాసన్: వేణువు 8-00 హైదరాబాద్ ఎ వ లె, 9-15 శాస్త్రీయసంగీత్,9-30 హైదరాబాద్ ఎ వ లె 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

857.1మి (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, ప్రసార వివరాలు, 6-35 వాద్య సంగీతం 6-40 భక్తిరంజని: 7-00 తె-వా, 7-15 "అమరవాణి", 7-30 ఎ ఐ ఆర్ వాద్యబృందము, 7-45 సంగీతశిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 షేక్‌హుసేన్: క్లారినెట్, 1-00 లలితసంగీతం (రి), 1-30 రేడియో కళాకారుల, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఉభయకుశలోపరి, 7-40లలితసంగీతం, 8-00 షేక్‌హుసేన్: క్లారినెట్, 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 రైల్వేసప్తాహం ప్రసంగము తె వి.రావు, 9-00అం.వా, 9-15 లలితసంగీతం, 9-30 కామాడి ప్రఖ్యాత వాగ్గేయకారుల రచనల నాధారముగాగొని కూర్చిన సంగీత రూపకము నిర్వహణ: ఎస్.వి.పాచ్. కృష్ణమాచార్యులు, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

రాకపోకలు

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఏప్రిల్ 10 వ తేదీ ఉదయం బయలుదేరి విజయవాడ వెడతారు. అచ్చటినుంచి గుంటూరుకి కూడా వెళ్ళి ఏప్రిల్ 12 వ తేదీ ఉదయం హైద్రాబాదుకు తిరిగివస్తారు. ఆయన తిరిగి ఏప్రిల్ 12 వ తేదీ సాయంత్రం బయలుదేరి నల్లగొండ జిల్లా పోచంపల్లి వెడతారు అచ్చటి నుండి భువనగిరి వెళ్ళి అక్కడ రైలులో సామర్లకోట బయలుదేరుతారు. ఏప్రిల్ 13 వ తేదీ రాత్రి సామర్లకోట చేరుతారు.

పశుపోషణ, ఆటవీశాఖామంత్రి శ్రీ ఎం. వళ్ళంరాజు ఏప్రిల్ 11 వ తేదీరాత్రి బయలుదేరి రాజమండ్రి వెడతారు. అచ్చట బయలుదేరి మునిపల్లె, అమలాపురం, కందికుప్ప, కోటిపల్లి, కాకినాడ, ఉప్పాడ, శృంగవరం, ఒంటిమామిడి, పరేశ్వరం ఆటవీప్రాంతం, ధవళేశ్వరం, తాటిపాక, పెద్దపట్నం, రాజోలులను సందర్శించి, ఏప్రిల్ 22 వ తేదీ ఉదయం రాజధాని చేరుతారు.

లేఖిపావళి

ఆంధ్రప్రదేశ్ సంగీత అకాడమి ఆర్యా!

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఏర్పడినప్పటినుండి హిందూస్థానీ సంగీతానికి హైద్రాబాదులోతగు ప్రోత్సాహం జరుగుటలేదు. హిందూస్థానీ కర్నాటక్ సంగీతములకు అఖిలభారత స్థాయిని విఖ్యాతిపొందిన హైదరాబాదు, అకాడమీ వైఖరివల్లనే నేడు సంగీత రంగంలో తగుస్థానం పొందలేక పోతున్నది. ఇటీవల రాజధానిలో జరిగిన కర్నాటక్ సెమినారువల్ల స్పష్టమైన అంశమేమనగా, అకాడెమీ హిందూస్థానీ సంగీతానికి తగుప్రాముఖ్యము యివ్వదలచుకోలేదు. యీ సెమినారులో తెలంగాణా ఆర్టిస్టులకు తగుప్రాతినిధ్యం కలిగింపబడలేదు ప్రస్తుత పాలకవైఖరికి భిన్నముగా పూర్వపు హైద్రాబాదు ప్రభుత్వము హిందుస్థానీ కర్నాటక్ సంగీతములకు సమానస్థానమిచ్చుచుండెడిది. ప్రభుత్వముచే యేర్పరుపబడ్డ మ్యూజిక్ పాఠశాలలో రెండింటికి సమాన స్థానము యివ్వబడుచున్నది అఖిలభారత అకాడమీకాఖలయి యుండి, హిందుస్థానీ సంగీతానికి అకాడమీ ప్రోత్సాహమివ్వకపోవడం దురదృష్టకరం హైదరాబాదులో కర్నాటక్ సంగీతానికై ప్రాచారంకింపబడ్డ త్యాగరాజ ఉత్సవాల సందర్భంలోకూడా పూర్వం హిందూస్థానీ సంగీతమునకు కూడా తగు ప్రాముఖ్యమివ్వబడగ, నేటి అకాడమీ వంకుచిత వైఖరి కళాలోకంలోశాస్త్రీ ప్రగతికి దోహదంగాలేదు

ఇట్లు
ఎం ఆర్. బాలకృష్ణ
మల్లాన్ బజారు
7-4-60

గద్వాలలో అగ్నిప్రమాదం

గద్వాల, ఏప్రిల్ 8

గద్వాల నగరమునకు సమీపములో ఒక చేనిలోనే శావురము చేస్తున్న ఒక ముస్లిం కుటుంబమువారల పశువుల కోష్ఠానికి యీరాత్రి ఒకటవ తారీఖు వాడు రాత్రి పదకొండు గంటల సమయములో ఆకస్మాత్తుగా నిప్పంటుకొని కాష్టము దగ్ధమైనది. అందులోని నాలుగు పశువులకుగాను రెండు దున్నపోతులు దాదాపు మూడువందల రూపాయల క్రయంచేసే దున్నలూ, ఒక గొర్రె పోతులు పూర్తిగా కాలిపోయినవి. ఇంకొక యెద్దుకు శరీరం బాగా కాలినది. ఇప్పుడో అప్పుడో చనిపోవునట్లున్నది.ఆశోష్ఠములోనే ఆ చేని యజమానురాలు శావురము ఉంటుండడం పరిణామముగా బట్టలు వగైరాలు సుమారు మారురూపాయలనగరు పుంచుకొన్న కట్టెపెట్టెలు కూడ భస్మీపటలమైనవి. కోష్ఠం సమూలముగా కాలిపోయినది. ఇ సందర్భములో వీరు వేరు చోటికి వెళ్ళివున్న అదృష్ట ఫలితముగా మనుష్యులకు మాత్రముప్రాణహానికానీగాయములు లాంటివికానీ సంఘటించలేదు. ఈసంఘటన కారణముగా సుమారు వెయ్యి రూపాయల నష్టము అయినది.

(మా. వి)

విద్యుద్ధీపముల ప్రారంభోత్సవం

ముప్‌కాల్, ఏప్రిల్ 8

ముప్‌కాల్ గ్రామములో విద్యుద్ధీపాల ప్రారంభోత్సవము జిల్లాకలెక్టరు శ్రీ జి. నారాయణరెడ్డి అధ్యక్షతన మార్చి 29 న జరిగినది. జిల్లా పరిషద్ అధ్యక్షులు శ్రీచౌటపల్లి హన్మంతరెడ్డి ప్రారంభోత్సవమును జరిపారు.

గ్రామపంచాయతి అధ్యక్షులు శ్రీ పి. రాజేశ్వర్ స్వాగతపత్రాన్ని అందజేశారు. గ్రామములోఉన్నతపాఠశాల ఆనకట్ట (మత్తడి) హరిజనుల యిండ్ల నిర్మాణ నిమిత్తము ఆర్థిక సహాయము గురించి తగుచర్యగైకొందునని జిల్లా పరిషద్ అధ్యక్షులు హామీఇచ్చారు.

జిల్లా కలెక్టర్ అధ్యక్షోపన్యాసములో గ్రామపురోభివృద్ధికై ఉన్నత పాఠశాల, మత్తడి యెంతో యవసరమనీ గ్రామము సర్వతోముఖాభివృద్ధి పొందాలనీ అన్నారు.

కమ్యూనిస్టు పార్టీకి రాజీనామాలు

గార్ల, ఏప్రిల్ 8

గార్ల మండల కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పతంగెజల్ రాం ముల్కనూరు గ్రామప్రముఖ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు 1 శ్రీ అంగవాలక్ష్మీనారాయణ 2 యీసారపు రాజయ్య 3 పెద్దబోయిన యల్లయ్య 4 కామెర్ల గోవయ్య 5 పందులముత్తయ్య 6 శేతిరాఘవులు కమ్యూనిస్టు పార్టీ కార్యకలాపాలు వారికి నచ్చక సభ్యత్వములకు రాజీనామాలు ఇచ్చినారని తెలిపారు. వీరు కాంగ్రెసు సభ్యత్వములమ పొందుటకు అమ్మం జిల్లా కాంగ్రెసు అధ్యక్షులకు దరఖాస్తులు యిచ్చినారుకూడా.

శ్రీ మందడి రామచంద్రారెడ్డి (పంచాయతీబోర్డు మెంబరు, చందుపట్ల) కూడా కమ్యూనిస్టు పార్టీ చిహ్నముపైన గెలిచారుగాని ఇప్పుడు కమ్యూనిస్టుపార్టీకి రాజీనామా పెట్టుచు కాంగ్రెసు పార్టీలో చేరినారు.

నవ్యసాహితీసమితి ఆధ్వర్యాన జరిగే అఖిలభారత తెలుగు రచయిత మహోత్సవకు సంబంధించిన స్థానిక డెలిగేట్లు, ఆహ్వాన సంఘసభ్యులు, స్థానిక సమితి సభ్యులందరి సమావేశం మహోత్సవ కార్యక్రమాలు ఉపసంఘాల ఏర్పాటునకై 10 వ తేదీన వై.ఎం.సి.ఏ, (వారాయణగూడా)లో ఏర్పాటైంది.

3 వ సంయుక్త వారం:

ప్రేమికులకు అగ్నిపరీక్షవంటి ఆదర్శవంతమైన చిత్రము.

మహబూబ్ ప్రొడక్షన్స్ వారి:

ఆన్

(హింది) టెక్నికల్‌లో (మూతన ప్రింటు)

తా॥ దిలీప్‌కుమార్, నాదిరా, నిమ్మి, ప్రేమ్‌నాథ్, మురాద్, ముక్రీ

సంగీతం: నౌషాద్.

క్రిష్ణా హైద్రాబాదు. అనంతా సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

[Nima] —మూవీస్ (ప్రై) లిమిటెడ్ విడుదల.

6 వ సంయుక్త వారము

మంచి విజ్ఞానదాయకమైన కుటుంబ చిత్రం.

పుష్పా పిక్చర్సు వారి: * పహిలీరాత్ *

తారాగణం: సాహారాత్ మోడీ, లతిశాపవర్, సుధేష్‌కుమార్, నంద, రాజాబాబు, తిక్కర్, కిలాశ్మీరీ, జాన్‌కాక్.

దర్శకత్వం: పి ఎల్. సంతోష్. సంగీతం: రవి. నిర్మాతలు: ఏ. ఏ. నదియాద్వాలా.

ప్రభాత్ హైద్రాబాద్. అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-30, 9-30 గం॥

(Trupix) —జ్యోతి పిక్చర్స్ విడుదల.

15 వ సంయుక్త వారము

నవకేతన్స్: కాలాబజార్

తా॥ దేవానంద్, వహీదారెహమాన్,నందా, విజయానంద్,

లిబర్టీ హైద్రాబాదు.

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

మరియు శ్రీ ప్రభాత్-నిజామాబాద్.

(Nima) శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

24 వ సంయుక్త వారము

శ్రీ ప్రొడక్షన్స్ వారి

శాంతి నివాసం

(తెలుగు)

తా॥ వాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, రమణారెడ్డి, బాగయ్య.

రీగల్ హైద్రాబాదు. శ్రీసాయి టాకీస్ బొల్లారం. ప్రేమ్ నల్గొండ.

(Nima) ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.

2 వ మహత్తర వారము

శారదా ప్రొడక్షన్స్ వారి

మాకే అన్నా

(వయోజనులకు మాత్రమే)

తా॥ వహీదాబేగం, అజిత్, లలితాపవార్, ఆగా, కమ్మో, నిరంజన్‌శర్మ.

నిర్మాత, దర్శకత్వం: ధీరూభాయి దేశాయి.

ప్యాలెస్ - హైద్రాబాదు.

3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

మరియు లిబర్టి - నాందేడ్.

(Trupix) జనరల్ ఫిలిమ్ ఏజన్సీస్ విడుదల.

6 వ సంయుక్త వారం!

దినేష్ ఫిలిమ్స్

సామ్రాట్

పృథ్వీరాజ్‌చౌహాన్

(రాణీ సంయుక్తగాథ) (హింది)

నటీనటులు: తైరాజ్, అనితాగుహ, డల్లాస్, సప్రూ, బి. ఎమ్. వ్యాస్, కేదారీష్, సుందర్, షీలావాజ్ మరియు చాంద్ ఉస్మాని.

రాజ్ హైద్రాబాదు చిత్రా సికింద్రాబాద్,

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

[Trupix] —శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

ఈ సంవత్సరమునకు అత్యుత్తమ చిత్రము. ప్రఖ్యాత కవి గాథ.

సింధూ ఫిలిమ్స్ వారి

కవి కాళిదాస్

(హింది)

(5 టెక్నికలర్ నృత్యములు గలవు)

తా॥ భారత్‌భూషణ్, నిరూపరాయ్, అనితాగుహ, సప్రూ, పద్మిని, చటర్జీ, సప్రూ, నిరంజన్‌శర్మ, సుకుమారి.

కమల్ హైద్రాబాదు. మినర్వా సికింద్రాబాదు

ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥

-: నడుస్తున్న కేంద్రములు :-
19వ వారం ఇండోర్. 12వ వారం నాగపూర్, 12 వ వారం రాజ్‌కోట్

చిత్రనిర్మాత: త్రివేది. దర్శకుడు & సంగీత దర్శకుడు: ఎస్. ఎన్. త్రిపాఠి.
మరియు నటవర్గము: అనితాగుహ, అనూరాధ, నిర్మల మున్నగువారు
ఏప్రిల్ 9 మరియు 10 (శని, ఆదివారములు) రెండు థియేటర్లలో అన్నిఆటలకు స్టేజీమీద కనుపించెదరు.

(Nima) శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

4వ సంయుక్త వారము!

ఇంపైన పాటలు :-

"ఎక్కడోవో వెక్కసిపోకని-
పిన్నవాడు....."
"రంగైన బంగారు బొమ్మ-
చక్కని బొమ్మ....."
"అనురాగానికి కనుగో లేవని-
ఆర్యులుఅన్నారు....."

చూడండి! వినండి!!

: తారాగణం :

గుమ్మడి, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, హరనాథ్, పేకేటి, గిరిజ, దేవిక, బి. ఎస్. సరోజ, మీనాకుమారి, ఛాయ.

అశోక్
హైదరాబాదు

మనోహర్
సికింద్రాబాదు.

ఆటల సమయాలు :
2-00, 6-15, 10-00 గం॥

లక్ష్మి - వరంగల్.
—పూర్ణా రిలీజ్.

(Nima)

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, ఏప్రిల్ 8

ప్రారంభము	32	. 69
ముగింపు	32	. 70

మా మేలురకపుబ్రష్‌ల ఉపయోగించండి



National Brush Mfg. Co.
23, Medows St.
Fort: BOMBAY-1.

స్టాకిస్టులు మరియు ట్రావెలింగ్ ఏజంట్లు కావలెను.

ఇంపైన 7వ వారం!

రౌతూ పిక్చర్స్ వారి

నిత్యకళ్యాణం పచ్చతోరణం

తా॥ కృష్ణకుమారి, చలం, గుమ్మడి, కె. వి. ఎస్. శర్మ, రమణారెడ్డి.

రహత్ మహల్
ముషీరాబాదు.
ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥
మరియు
మార్కండేయ - వరంగల్.
— ఉదయశ్రీ పిక్చర్స్ విడుదల.

(Nima)

రాజమండ్రి-సామర్ల కోటల మధ్య జంట రైలుమార్గం

లోకసభలో రైల్వేల ఉపమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

ద్వితీయ ప్రణాళికా కాలములో రాజమండ్రి-వాల్తేరు సెక్షనులో 31.25 మైళ్ళ పొడవునమాత్రమే అంటే రాజమండ్రినుంచి ద్వారపూడి మీదుగా సామర్లకోటవరకు మాత్రమే జంట రైలుమార్గము వెయ్యాలని సంకల్పించబడిందని, రైలేశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి, లోకసభలో శ్రీ మధుసూదనరావు అడిగిన ప్రశ్నకు లిఖితముగా జవాబిస్తూ తెలియజేశారు.

రాజమండ్రి ద్వారపూడి మధ్య-12 5 మైళ్ళు-పని నూటికి 88 వంతులు పూర్తిఅయిందనీ ద్వారపూడి సామర్లకోట మధ్య పని యిప్పుడే ప్రారంభించారనీ ఆయన వివరించారు.

తృతీయ ప్రణాళికలో చేర్చదగు కొన్ని యితర ప్రతిపాదనలతోపాటు సేలం బెంగుళూరులమధ్య మీటరుగేజి రైలుమార్గము వెయ్యాలనే ప్రతిపాదనకూడా పరిశీలనకు పంపబడిందని, శ్రీ రామస్వామి చెప్పారు.

మాచ్‌ఖండ్ ప్రాజెక్టునుంచి విద్యుత్తు

మాచ్‌ఖండ్‌నుంచి రాయగడవరకు 132 కిలోవాట్లుల లైనువేసే పని ఇదివరకే పూర్తి అయిందని కేంద్ర ఇరిగేషను, విద్యుత్తుశాఖ ఉపమంత్రి, శ్రీ జయసుఖ్ లాల్ హాతీ లోకసభలో శ్రీ మోహన్ నాయక్ అడిగిన ప్రశ్నకు లిఖితముగా జవాబిస్తూ చెప్పారు.

విదేశాలనుంచి సామగ్రి రానందున యీ లైను ను బర్హంపూరువరకు (గంజాం) పొడిగించే పనికి ఆటంకము ఏర్పడిందనీ, సామగ్రి దిగుమతికి విడుదల చేయవలసిన విదేశీ మారకద్రవ్యం విషయమై రాష్ట్రీ ప్రభుత్వము ఇంకా నిర్దిష్టమైన ప్రతిపాదనలు పంపలేదనీ, విదేశీ ద్రవ్యము విడుదల అయిన తర్వాత సుమారు 2 ఏళ్ళలో యీపని పూర్తి అవుతుందనీ ఉపమంత్రి వివరించారు.

నాగార్జున సాగర్ నిర్మాణంలో తిన్నర కోట్ల పొదుపు

నాగార్జునసాగర్, భక్రానంగల్, హీరాకుడ్ ఈ మూడు పెద్దనదీలోయ ప్రాజెక్టుల నిర్వహణలోను ఖర్చు తగ్గించి డబ్బు పొదుపు చేయడం జరిగిందని, ఇరిగేషను విద్యుత్తుశాఖ ఉపమంత్రి శ్రీ జయసుఖ్‌లాల్ హాతీలోకసభలో శ్రీ రామిరెడ్డి అడిగిన ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ తెలియజేశారు.

నాగార్జునసాగర్ వద్ద రూ. 3 52 కోట్లు, భక్రానంగల్ ప్రాజెక్టు (భక్రా ఆనకట్ట)వద్ద రూ. 4.12 కోట్లు, హీరాకుడ్ ఆనకట్ట ప్రాజెక్టువద్ద రూ. 1.25 కోట్లు ఇలా పొదుపు చేయడం జరిగిందనీ ఆయన ప్రకటనవల్ల తెలుస్తున్నది. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో కాంక్రీటు బదులు రాయిసున్నం వాడడంవల్ల రూ. 1 26 కోట్లు ఆదా అయింది. మామూలుగా ఉపయోగించే స్లైజిలు బ్రిడ్జి, కదిలే క్రేన్లబదులునిర్ణీత స్థలాలలో మానోటవరు క్రేన్లు ఉపయోగించడంవల్ల రూ. 1 కోటి ఆదా అయింది; సుజార్జీ పోజులానా వాడకంవల్ల రూ. 1 కోటి కలిసివచ్చింది. క్వారీనుండి మిక్సర్ల దగ్గరికి రాయి వగైరా చేరవేయడానికి రైలుమార్గం వేసి రైలు ఇంజన్లను ఉపయోగించడం బదులు, రోడ్డుమీద సరుకును రవాణా చేయడంవల్ల రూ. 0.26 కోట్లు ఆదా అయింది.

క్రిష్టియనుల వివాహాలకు సంబంధించిన న్యాయశాస్త్రం

క్రిష్టియనుల వివాహాలు, విడాకులకు సంబంధించిన న్యాయశాస్త్రాన్ని సవరించడం యింకా పూర్తి కాలేదు. న్యాయశాస్త్రం పరిశీలన సంఘం జరుపుతున్న ఆ కృషి ఆఖరు దశకు వచ్చింది. ఆ సంఘంవారు అందుకు సంబంధించిన సంస్థలకూ, వ్యక్తులకూ ఒక తాత్కాలిక ముసాయిదాను పంపారు. వారివద్ద నుంచి వచ్చినసమాధానాల పర్యవసానంగా మూజువాణి సాక్ష్యాన్ని సేకరించాలని ఆ సంఘం నిర్ణయించింది. సేకరించిన సాక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని ఆ నివేదిక పరిశీలన పూర్తయింది. ఇప్పుడు దానికి తుది మెరుగులు దిద్దుతున్నారు. కేంద్ర న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. యం. హజర్నవీస్ రాజ్యసభలో శ్రీ రామ్ సహాయ్ ప్రశ్నకు యిచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో పై సమాచారాన్ని తెలియజేశారు.

ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ సమావేశం

1961 ఫిబ్రవరిలో ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ సమావేశం న్యూఢిల్లీలో జరగాలని భారత ప్రభుత్వం కోరినట్లు, ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ లోక్‌సభలో చెప్పారు.

1960 మేలో జరిగే 13 వ ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ సమావేశం ఈ ఆహ్వానాన్ని పరిశీలించ గలదనీ, భారత ప్రభుత్వం న్యూఢిల్లీలో జరిగే సమావేశంక్రింద బహుశా రు. 14 లక్షలు వెచ్చించ వలసి ఉంటుందనీ, ఆయన అన్నారు.

కరువు ప్రాంతాల అభివృద్ధి

వివిధ రాష్ట్రాలలో కరువుప్రాంతాలలో శాశ్వతాభివృద్ధి కార్యక్రమాన్ని రూపొందించడంలో యీ నాలుగు విషయాలను దృష్టిలో పెట్టుకోడమయింది (1)చాలాకాలముగా కరువు ప్రాంతాలుగా వున్న వాటికి సహాయం చేయడం, (2) కొనుగోలు శక్తిని పెంపొందించడం, (3) భావి అభివృద్ధి కార్యక్రమాలు, (4) ఉద్యోగ అవకాశాలు.

లోక్ సభలో శ్రీ రామిరెడ్డి అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం చెబుతూ, కేంద్ర ఇరిగేషన్, విద్యుత్ శాఖ ఉపమంత్రి, శ్రీ జైసుఖ్ లాల్ హాథీ పై విషయం తెలియజేశారు.

ఆయన సభకు మూడు పట్టికలు సమర్పించారు. ఈ కార్యక్రమంక్రింద ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలలో మొత్తం రూ. 4198.36 లక్షలు కేటాయించారు. అందులో ఆంధ్ర ప్రదేశ్‌కు కేటాయించిన మొత్తం రూ. 553 లక్షలు. ఇదివరకటి హైదరాబాదు రాష్ట్రానికి రూ. 178.74 లక్షలు కేటాయించారు. 1958-59 వ సంవత్సరం ఆఖరుకు (1959-60 లో ఖర్చు అవుతుందనీ అంచనా వేసిన మొత్తంతో సహా) ఈ కార్యక్రమం మొత్తం ఖర్చుక్రింద ఆంధ్ర ప్రదేశ్‌లో రూ. 893.68 లక్షలూ, వెనకటి హైదరాబాదు రాష్ట్రంలో రూ. 99.49 లక్షలూను.

విదేశాల్లో జీవితభీమా కార్పొరేషను వ్యాపారం

జీవిత భీమా కార్పొరేషను 1958 లో భారతదేశం వెలుపల రూ 5 62 కోట్ల విలువగల కొత్త వ్యాపారాన్ని సంపాదించింది. కాగా 1959 లో ఈ కార్పొరేషను భారతదేశం వెలుపల రూ. 9 47 కోట్ల విలువగల వ్యాపారాన్ని సంపాదించింది అని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరీసిన్హా రాజ్యసభలో శ్రీ మహేశ్వర్ నాయక్ అడిగిన ప్రశ్నకు జవాబుగా దాఖలుచేసిన ప్రకటనలో వెల్లడించ బడింది.

—

న్యూయార్క్‌లోని యునైటెడ్ నేషన్స్ సోషల్ ఎఫేర్స్ బ్యూరో శిక్షణసంఘమ సలహాదారు

మిస్ గార్డిన్ చెస్టర్స్ ఇండియాలోని యునిసెఫ్ ఫీల్డు రిప్రెజెంటేటివ్ ఫాద్ హుస్సేన్, ఆసియా దూర ప్రాచ్య ఆర్థిక కమీషన్ సాంఘిక వ్యవహారాల విభాగపు అధికారి కార్లుసన్‌లు యీ నెల 10 వ తేదీన నగరానికి వస్తున్నారు. వీరు మూడు దినాలు నగరములో ఉంటారు. మొదటి రోజున ఆంధ్రి బాలానంద సంస్థను వీరు సందర్శిస్తారు.

చిత్ర సమీక్ష

మహాకవి కాళిదాసు

సారథి ప్రొడక్షన్స్‌వారి "మహాకవి కాళిదాసు" తెలుగు చిత్రం శుక్రవారం ఉదయం సికింద్రాబాద్ "ప్యారడైజ్" టాకీసులో మంత్రులు, శాసనసభ్యులు, పత్రికా ప్రతినిధులు, యితర పెద్దలకు ప్రత్యేకంగా చూపబడింది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, శాసన మండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు, శ్రీ అబ్బూరి సత్యనారాయణ రాజు, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రభృతి మంత్రులు, కుమారి జమున, జగ్గయ్య ప్రభృతి సినీ నటీ నటులు హాజరైన వారిలో కలరు. ఈ ప్రీవ్యూకు మద్రాసునుండి ప్రత్యేకంగా వచ్చిన "కాళిదాసు" పాత్రధారి శ్రీ ఎ. నాగేశ్వరరావు అతిథులకు స్వాగతం చెప్పారు.

కుమార సంభవం, మేఘసందేశం, రఘువంశం, అభిజ్ఞాన శాకుంతలం వంటి అమర కావ్యాలను రచించి విశ్వఖ్యాతిగాంచిన "కాళిదాసు" మహాకవి జీవిత గాథను చిత్రీకరించబూనిన సారథీవారు అభినందనీయులు. అవంతీరాజు (లింగమూర్తి) కుమార్తె (శ్రీ రంజని) కి యుక్త వయస్సు రావడంతో ఆమెకు తగిన వరుణ్ణి చూడవలసిందిగా రాజు మంత్రిని ఆదేశిస్తాడు. మంత్రి పిచ్చివాడైన తన కుమారునికి ఆమెనిచ్చి పెండ్లి చేయించడంలో విఫలుడై, ప్రతీకారాన్ని తీర్చుకోగోరి బండవాడుగా తిరుగుతూ, పిచ్చివాడని అందరిచే భావించబడే ఒక విద్యావిహీనుని (నాగేశ్వరరావు) తెచ్చి, మహా పండితుడని చెప్పి రాకుమార్తెతో వివాహం జరిపిస్తాడు. వివాహమైన తరువాత మోసం జరిగినట్లు తెలుసుకొని రాకుమారి కాళికాదేవి సమక్షంలో విలపిస్తూ సొమ్మసిలి పడిపోతుంది. ఆమెను రంజింప జేయడానికి తాను పండితుణ్ణి కావాలని గ్రహించి కాళిని ప్రార్థించి, ఆమె ప్రత్యక్షమై పాండిత్యాన్ని ప్రసాదించడంతో, భార్యను మరచి, వెళ్ళిపోయి కావ్య రచనకు ఉపక్రమిస్తాడు. ఆ సమయములోనే అతని ప్రతిభా విశేషాన్ని గమనించిన భోజరాజు (ఎస్. వి. రంగారావు) ఆయనను చేరదీసి సన్మానిస్తాడు. భర్తను వెదుక్కొంటూవచ్చి రాకుమార్తె చివరకు "కాళిదాసు" దగ్గరకుచేరి అతనికి సపర్యలు చేస్తుంటుంది. అయితే "కాళిదాసు"కు ఆమె తన భార్యఅని జ్ఞాపకముండదు. చివరకు, అవంతీరాజు అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో "కాళిదాసు"కు స్ఫురణ వస్తుంది.

ఈ కథకు అతికేటట్లున్న భోజరాజు ఆస్థాన పండితుడు (సి. ఎస్. ఆర్.), సూత్రధారుడు (రేలంగి), విలాసవతి (రాజసులోచన) పాత్రలు విశేష దాయకంగా ఉన్నవి. కాళిదాసుగా నాగేశ్వరరావు. ఆయన భార్య గా శ్రీరంజని నటన ప్రశంసా పాత్రంగా ఉంది. పింగళి పాటలు మనోజ్ఞంగా ఉన్నాయి. "కాళిదాసు" చిత్రాన్ని చక్కగా రూపొందించిన దర్శకుడు శ్రీ కె. కామేశ్వరరావు అభినందనీయుడు. ఇది ఎక్కువ డబ్బు కూర్చుకోలేకపోయినా ఉత్తమ చిత్రమే అనాలి.

ఆంధ్రప్రదేశ్ అంతటితో బాటు శుక్రవారం నుండి యీ చిత్రం హైదరాబాద్ దీపక్ మహల్, సికింద్రాబాద్ ప్యారడైజు, వరంగల్ రామాటాకీసులలో ప్రదరించ బడుతున్నది.

—...

మొదటి పేజి తరువాయి

తర్వాత ప్లానింగువారి ప్రఖ్యాత దళమువారిచే బుర్రకథ చెప్పబడినది.

ఈనెల 5వ తేదీ మంగళవారము మధ్యాహ్నము రైలుకు ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్య గద్వాలకు వచ్చినారు. రైలుస్టేషనులో ఘనస్వాగతము ఇవ్వబడింది.

ముఖ్యమంత్రి రాక సందర్భములో గద్వాల పురపాలక సంఘం పక్షమున తేరుమైదానములో పౌరసన్మానము జరిగింది. ముఖ్యమంత్రి గౌరవార్థము గద్వాలకు రెండుమైళ్ళ దూరములో గల కృష్ణానదీ తీరములో సోషియల్ సర్వీసు డిపార్టుమెంటు పక్షాన సామూహిక భోజన విందు యేర్పాటు చేయబడింది. సాయంత్రము గద్వాలకు ఒక మైలుదూరములోని వెంకంపేటగ్రామములో హరిజన కాలనీకి ప్రారంభోత్సవము చేసినారు. కమ్యూనిటీ భవనం వద్ద స్థానిక పురపాలక సంఘమువారితోపాటు ఫోటో తీయించబడినది. స్థానిక పంచాయతీసమితి, న్యాయవాదుల సంఘమువారుకూడా ముఖ్యమంత్రికి సన్మానాలు చేసినారు. తర్వాత హైస్కూలు పరిసరాలలో మునిసిపల్ నిమెంటురోడుకు ముఖ్యమంత్రి చేశంకుస్థాపన చేయబడినది.

గద్వాల చేనేత సహకార సంఘమువారు సంఘము అధ్యక్షులు శ్రీఅక్కలి వాసుదేవప్పగారి అధ్యక్షతలోకృష్ణారెడ్డి బంగ్లాలో ముఖ్యమంత్రికి సన్మానోత్సవము చేశారు. తర్వాత చేనేత కార్యాలయమువద్దనుండి బహిరంగ సభాస్థలమువరకు పుర రాజమార్గముగుండా 36 జతల కాడెద్దులు కట్టిన శకటాలలో ఊరేగింపు జరిగినది.

"అక్షరమైనదిఅక్షరమే"

ఖమ్మంలో శ్రీ దాశరథిప్రసంగం

(స్వ. వి)

ఖమ్మం, ఏప్రిల్ 8

గత వారం స్థానిక ప్రభుత్వ బహుళార్థ సాధకోన్నత పాఠశాల వార్షికోత్సవం జరుపబడినప్పుడు ప్రత్యేక అతిథిగా శ్రీ దాశరథి కృష్ణమాచార్యులు ఆహ్వానింపబడ్డారు. నాటి ఉదయము శ్రీ దాశరథి అధ్యక్షతన కవిసమ్మేళనం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. వి. నారాయణ, శతావధాని శ్రీ హరిరామలింగశాస్త్రి శ్రీ చందాల రామకవి, శ్రీ కందిబండ రాఘవరావు, హిరాలాల్ మోరియా "కొలిపాక" తదితరులు తమతమ స్వీయ రచనలు చదివారు. అనంతరం శ్రీ దాశరథి తమకావ్యాలలోని కొన్ని ముఖ్య ఖండికలను గానం చేశారు.

శ్రీదాశరథి "కళ" యొక్కపరమ ప్రయోజనాన్ని గురించి మాట్లాడుతూ కవిత్వాన్ని వ్రాయవలసిందేగాని దాని ఔన్నత్యాన్ని వర్ణిస్తే ప్రయోజనము లేదనీ శ్రోతల హృదయానికి సూటిగా తగిలి, కదలించి కవ్వించి తన్మయుల్ని చేసే కవితను సాధించాలనీ, మానవ హృదయరంగస్థలంమీద చిరనివాసము యేర్పరచుకోగలగడమే ప్రతిభావంతుడయిన కవి చేస్తాడనీ అన్నారు.

కలం యొక్క ఉత్తమత్వాన్ని విశదీకరిస్తూ శ్రీ దాశరథి కత్తితో లోకాన్ని యేనాటికీవశపరచుకోలేరనీ అలా వశపరచుకోగలిగామని నిక్కినవారు నాశనరూపాలు లేకుండా ఎందరో కాలగర్భంలో కలిసిపోయారనీ కత్తివాడుక క్రమంగా క్షీణించి చివరికి మృగ్యమై కూడా పోయి నేడు ఆస్థానం లో బాంబులు విషవాయువులు మొదలయిన మారణప్రక్రియలు వచ్చాయనీ కాని కలం నాటికీ నేటికీ అవిచ్ఛిన్నంగా, మార్పిడులు లేక నానాటికీ శక్తిని విజృంభింప జేసుకుంటున్నదనీ అన్నారు. కలకాలంనుంచీకలంతో సాము చేసిన మహా కవులు ఆదికవి కాళిదాసు, నన్నయ్య ప్రభృతులు ఈ నాటికీ సజీవంగా తెలుగుమాగాణంలో నిరంతరం సంచరిస్తూనే వున్నారనీ అలాంటి కళా హృదయాన్ని, కళాశీలాన్ని, కళా శక్తినీ, మనమంతా సంతరించుకోవాలనీ అన్నారు.

సాయంత్రం జరిగిన బహిరంగసభకు ఖమ్మం అసిస్టెంటుకలెక్టరు శ్రీఆచంట సత్యనారాయణఅధ్యక్షతవహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. వి. నారాయణ వార్షిక నివేదిక చదివి వినిపించారు. పాఠశాలలో వివిధరీతుల ప్రథమ ద్వితీయులుగా గణ్యతకువచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు శ్రీ సత్యనారాయణ బహుమతి ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి "ప్రగతి" నాటికను ప్రదర్శించారు.

శ్రీకోట పున్నయ్య సన్మానసభ

ఖమ్మం పట్టణ గాంధీచౌకు మండల కాంగ్రెస్ సంఘం పక్షంగా ఇటీవల రాజ్యసభకు యెన్నికయిన శ్రీ కోట పున్నయ్య గౌరవార్థం జరిగిన సన్మాన సభకు మండలకాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ రాయపుడి నారాయణ రావు అధ్యక్షత వహించారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ వెంగళరావు మాట్లాడుతూ పున్నయ్యనిస్వార్థమైన కృషి సేవలు ఖమ్మం జిల్లాకు లభించాయనీ, సోదర కార్యకర్తలతో తాను మాలో ఒక సోదరుడుగా వుండి హరిజన సోదరుల కష్ట నిష్ఠురాలను అవసరాలను యెప్పటికప్పుడు పరిశీలించుకుంటూ ఇతోధికంగా సహకరించారనీ, అట్లాటిసోదరుడు ఈబాధ్యతాయుత పదవినందుకోవడం చాలా సంతోషదాయకమనీ మునుముందుతమకు సంక్రమించిన పదవిద్వారా ఇతోధికంగా ఖమ్మం జిల్లాకు సేవచేయగలరనీ విశ్వసిస్తున్నామన్నారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శీలంసిద్ధారెడ్డి, కార్యదర్శిహీరాలాల్ మోరియా మున్సిపల్ చైర్మన్ శ్రీ గెల్లా కేశవరావు, వైస్ చైర్మన్ శ్రీ యల్లాప్రగడ కృష్ణమూర్తి వర్తక సంఘం కార్యదర్శి శ్రీ సుగ్గుల తిరుమలరావు జి. కాం. కోశాధిపతి శ్రీ ఎం. వి. యస్ ఎల్ నరసింహారావులు ప్రసంగించారు.

మండల కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పెద్ది లక్ష్మీనారాయణ శ్రీ పున్నయ్యను నూతన వస్త్రాలతో సత్కరించారు.

కార్యదర్శి శ్రీ కుంచకర్ల భక్తవత్సలరావు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అల్పాహారవిందు జరిగింది.

—

కార్మికులకు ప్రాసిక్యూషన్ అధికారులతో ఘర్షణ

హైదరాబాద్, ఏప్రిల్ 8

ఇక్కడికి చేరిన ఒకవార్త ప్రకారం ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డితదితరులపైగల కేసునునిన్న సిర్పూర్‌లో విచారణ జరుపుతుండగా ప్రాసిక్యూషన్ అధికారులతో కార్మికులు ఘర్షణపడినారని తెలుస్తున్నది.

మారణాయుధాల్ని ధరించి ఖూనీ దోపిడీ చేయడానికి పూనుకున్నారనే నేరంపై వారికి నాలుగుమాసాల పైదు శిక్ష విధించబడటం పాఠకులకు విదితమే.

శ్రీ తెన్నేటి విశ్వనాథం

రాజమండ్రి, ఏప్రిల్ 8

తిరిగి రాజకీయాలలో ప్రవేశించే నిమిత్తం కాఫీబోర్డుఅధ్యక్ష పదవికి రాజీనామాయిచ్చిన శ్రీ తెన్నేటి విశ్వనాథం బెంగుళూరునుండి మద్రాసుమీదుగా విశాఖపట్నం వెడుతుండగా రాజమండ్రిస్టేషన్‌లో స్థానిక ప్రజాపార్టీ నాయకుడు డా॥ఎ.బి.నాగేశ్వరరావు (ఎం.ఎల్.ఏ.) ప్రభృతులు ఘనస్వాగతమిచ్చారు. 1962 ఎన్నికలకు ముందే ప్రజాపార్టీ బలీయంకాగలదనే ఆశాభావాన్ని విశ్వనాథంగారు వెలిబుచ్చారు.

ఈనెలాఖరులోగా రాజమండ్రిలో ఆంధ్రప్రజాపార్టీ కార్యవర్గాన్ని సమావేశ పరిచి భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయిస్తామన్నారు.

తమ ప్రయాణంలో ప్రతిస్టేషన్‌లో ప్రజాపార్టీ కార్యకర్తల్ని కలుసుకొని సంప్రతింపులు జరుపుతూ వచ్చామని అన్నారు. ఏప్రిల్ 10న పిఠాపురంలో స్వర్గీయ వాడ్రేవు గోపాలకృష్ణ గారి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు.

—...

కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ

నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

పరిశ్రమలమంత్రి శ్రీ మనుభాయి షా నేడు లోకసభలో శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రశ్నకు జవాబు యిస్తూ 80 వేల టన్నుల నైట్రోజన్ ఉత్పత్తిశక్తి గల ఎరువుల ఫ్యాక్టరీని కొత్తగూడెం (ఆంధ్ర)లో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించినదన్నారు.

పారిశ్రామికంగా అభివృద్ధిచెందని గ్రామీణ, పట్టణ పారిశ్రామిక ఎస్టేట్‌లను ఆంధ్ర లో పెంపొందించాలనేది కూడ "కార్యక్రమం"లో ఉందన్నారు

—

అక్రమంగా కంపెనీ ఆవరణలో ప్రవేశించినందుకు శిక్ష

సిర్పూర్ ఏప్రిల్ 8

సిర్పూరు పేపర్ మిల్స్‌కు చెందిన ఇరువురు కార్మికులకు అక్రమముగా కంపెనీ ఆవరణలో ప్రవేశించిన నేరానికి సిర్పూరు పట్టణ మేజిస్ట్రేట్ నాలుగు మాసాల ఖయిదుశిక్షను విధించాడు.

ఈకార్మికులు యిటీవలనే కంపెనీ ఆవరణలోనికి అక్రమంగా ప్రవేశించారని తెలుస్తున్నది.

హైదరాబాద్ పిలుపు

మీ బాధల నివారణకొఱకు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని

సంప్రదించండి:

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, బోదకాళ్ళు, లుకోడర్మా, ఉబ్బసము, హిస్టీరియా, అతిమూత్ర వ్యాధి మొదలగు దీర్ఘవ్యాధులనిర్మూలనకు-

హైద్రాబాదునందు
ప్రతి నెల 9 వ తేదీ
(సా॥ 3-0 నుండి 7-30 గం॥)
తాజ్‌మహల్ హోటల్,
కింగ్‌కోఠిరోడ్.
(ఫోన్: 5591)

పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్ణీతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)

ప్రకటన

జనగామ తాలూకా, బచ్చన్నపేట నివాసిఅయిన తొడుపునూరి శంకరయ్యగారికి తెలియజేయునది నీ కుమార్తె చి॥ బాలనర్సమ్మను నాకు యిచ్చి వివాహము జరిపితివి. ఆమెను నాతో కాపురము చేయనివ్వక మేము పెట్టిన 20 తులముల బంగారము మరియు రు. 1200/- నగదుతో పిల్లను తీసుకొనిపోయినావు.

ఇప్పుడు నా భార్యకు మరో వివాహము చేయచూచుచున్నట్లు తెలిసినది. ఎవరయిన వివాహము చేసుకొనేయెడల కష్టనష్టములకు వారే బాధ్యులగుదురు మరియు 20 తులముల బంగారము, నగదు పైకము నాకు యివ్వవలసియుండును.

ఇట్లు
వి. కృష్ణమూర్తి
వల్ద్ వీరయ్య
సా॥ పోచన్నపేట,
తా॥ జనగామ.

ప్రకటన

తి. 9-4-1960

భువనగిరి, తాలూకా వ్యవసాయ సహకార సంఘము, లిమిటెడ్ నెం. (6298) (టాకా) యొక్క సమస్త వాటాదార్లకు తెలియపరచడమేమనగా కో ఆపరేటివ్ మార్కెటింగ్, సొసైటి లిమిటెడ్ అనుబంధ నియమావళిని మంజూరుచేయుటకు తి. 17-4-60 ఆదివారము పగలు 3 గంటలకు భువనగిరి, సహకార కేంద్రబ్యాంక్ (C. C. బ్యాంకు) ఆవరణలో అసాధారణ మహాసభ జరుపుటకు నిర్ణయించబడినది. కావున తామెల్లరు సకాలమునకు విచ్చేసి సభ కార్యక్రమమును జయప్రద మొనరించగలరని ఆశించుచున్నాము.

హెచ్చరిక:— సంఘ ప్రతినిధులు తమవెంట సంఘ అనుమతి పత్రములను దయచేసితేగలరు.

ఇట్లు
కార్యవర్గము వారి పక్షమున
రంగ వీరయ్య
గౌ॥ కార్యదర్శి.

సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

తేది: 7-4-1960

పత్రికా ప్రకటన

విషయము: సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నియోజకవర్గముల జాబితాలు తయారుచేయుట

మున్సిపల్ కమీషనర్, సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీ ఎమ్. ధర్మరాజ్ మాథూర్ చే 1955 హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టముయొక్క 12 (9) సెక్షనులో ప్రచురించబడిన విధముగా చూపబడు సెక్షను 12 (10) లోని సెం. 1 ఫారములోని ప్రకటనవెంట ప్రతినియోజకవర్గమునకు వోటర్లగా చేర్చబడిన అందరిపేర్లు చూపు నియోజకవర్గపు జాబితాలను 7-4-1960 న దిగువ ప్రదేశములలో వుంచబడియున్నవి. అట్టి జాబితాలలో నియోజకవర్గముల జాబితాలను చేర్చుటలేక ఏ పేర్ల యొక్క అభ్యంతరము లేక వివరములు మున్నగు ఆక్షేపణలు సకాలములో అందజేయవలెను.

(1) మున్సిపల్ ఆఫీసు:- 150, నెహ్రూనగర్, మారెడ్‌పల్లి, సికింద్రాబాద్.
(2) మున్సిపల్ లైబ్రరీ- రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్,
(3) మున్సిపల్ డిస్పెన్సరీ: కుమ్మరిగూడ, సికింద్రాబాద్.

నియోజకవర్గముల జాబితాలలో చేర్చవలసిన పేర్లు, మార్పులు అభ్యంతరముల ఆక్షేపణలన్నియు అంగీకరించుటకు ఆఖరితేది 30-4-1960 నియోజకవర్గముల జాబితాలు మరియు ప్రకటనను చూడదలచిన వారందరు పైన పేర్కొనబడిన ప్రదేశములలో చూడవచ్చును.

టి. రాజగోపాలాచారి
పౌర సంబంధముల అధికారి,
సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

Ebited Printed and Publised by N.NarothamReddy M. A. for the GolkoudaPublications Ltp at the Golkonda PrintingPress Hyderabad [A.P]

నేటిరాత్రి నేటిరాత్రి

ప్రపంచ విఖ్యాతిగన్న అమర కావ్యాలను రచించిన

'కాళిదాసు' జీవితగాథ వెండితెరకొక కానుక

తారలు: నాగేశ్వరరావు, శ్రీరంజని, రాజసులోచన, రేలంగి, ఎస్. వి. రంగారావు, లింగమూర్తి, కుచలకుమారి.

దీపక్
హైదరాబాదు

ప్యారడైజ్
సికింద్రాబాదు.

ఆటలు: 2-00, 5-45, 9.30 గం॥

రామా పరంగల్.

(Nima)